10TH ANNIVERSARY

# క్రైమ్ THE మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
6-4-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 137

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## కాంగ్రెస్ మళ్లీ అదే తప్పు చేస్తోందా?

### లగచర్ల, దిలావర్‌పూర్, హెచ్‌సీయూ...

### వరుస ఘటనలకు కారణాలేంటి?

### కాంగ్రెస్ పెద్దల మౌనం దేనికి?



హైదరాబాద్ (క్రైమ్ మిర్రర్)

మొన్న లగచర్ల, నిన్న దిలావర్‌పూర్, ఇప్పుడు కంచ గచ్చిబౌలి... ఇలా భూముల విషయాల్లో కాంగ్రెస్ సర్కార్ వరుస ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ వరుస ఘటనలకు కాంగ్రెస్ పెద్దల మౌనమే ప్రధాన కారణమా..? లేక ప్రతిపక్షాల హస్తముందా..? కాంగ్రెస్ అగ్ర నేతలు సరైన సమయంలో స్పందించకపోవడానికి కారణాలేంటని ఇప్పుడు చర్చ జరుగుతోంది.



తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పాలనాపరంగా తీసుకుంటున్న నిర్ణయాల్లో అనుకోని అవాంతరాలు ఎదురవుతూనే వస్తున్నాయి..అందులో ప్రధానంగా చెప్పుకోవాల్సింది లగచర్ల, దిలావర్ పూర్, కంచ గచ్చిబౌలి రగడ అనే చెప్పుకోవాలి.. వికారాబాద్ జిల్లా లగచర్లలో రైతులు జిల్లా కలెక్టర్‌పై

- మిగతా 2వ పేజీలో

## గచ్చీబౌలి భూములుపై దుష్ప్రచారం

కావాలనే ఫేక్ వీడియోల సృష్టి

అటవీ జంతువులకు ప్రాణహాని జరిగినట్లు చిత్రీకరణ

ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి

## సీతారాముల కల్యాణము చూతము రారండి!

నేడు భద్రాచలంలో వేడుకగా రాములోరి కల్యాణం

పల్లకీలో ఆలయం నుంచి మిథిలా స్టేడియానికి వధూవరులు

ఉదయం 10 గంటలవేళ కల్యాణ క్రతువు మొదలు

సింహాసనంపై శ్రీరాముడు, గజాసనంపై సీతమ్మ

రామదాసు ఆభరణాలతో వధూవరుల అలంకరణ

మధ్యాహ్నం అభిజిత్ లగ్నంలో జీలకర్ర బెల్లం



భద్రాద్రి కొత్తగూడెం: శ్రీరామ నవమి రోజున ఆగమ శాస్త్ర పద్ధతిని అనుసరిస్తూ భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మిథిలా స్టేడియంలో నేడు సీతారాముల కల్యాణం జరగనుంది.








## చేతగాని పాలనతో తెలంగాణ అగాథం

బిఆర్ఎస్‌కు ఉన్న కమిట్‌మెంట్ మరే పార్టీకి లేదు

ఉద్యమస్ఫూర్తితో తెలంగాణను అగ్రగామిగానిలిపాం

రజతోత్సవ సభపై నేతలో చర్చలో కెసిఆర్

**గజ్వేల్,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో పాలన చేతకాక కాంగ్రెస్ రాష్ట్రాన్ని అగాధంలోకి నెట్టిందని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. తెలంగాణ బాగోగులపై బీఆర్ఎస్‌కు ఉన్న ఆవేదన మరో పార్టీకి లేదని కేసీఆర్ తెలిపారు.

- మిగతా 2వ పేజీలో

## వక్ఫ్ తరవాత క్రిష్టియన్లు టార్గెట్



2లో

కాథలిక్ చర్చిల ఆస్తపై ఆర్ఎస్ఎస్ కన్ను

సమిష్టి ఎదుర్కోవాల్సిందే : రాహుల్ ట్వీట్

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** వక్ఫ్ బిల్లు తరవాత ఇప్పుడుప్రభుత్వం

2లో

## కాంగ్రెస్, బిఆర్ఎస్‌లది ఫెవికాల్ బంధం

అనేక సందర్భాల్లో బట్టబయలైన దోస్తీ

బిజెపి ఎంపి లక్ష్మణ్ ఆరోపణ





2లో

## మంచి చేసే నాయకుడితో రాష్ట్రం అభివృద్ది

రాష్టాభివృద్ధికి కొత్తకొత్త ఆలోచనలు చేస్తున్నాం

విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు ఫలితాలు

ముప్పాళ్లలో బంగారు కుటుంబాలతో బాబు ముఖాముఖి

## రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం

పారిశ్రామికవేత్తల చూపు తెలంగాణ వైపు

పారిశ్రామికవేత్తల సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ఎన్నో అనుకూలతలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇండియా, లాటిన్ అమెరికా, కరేబియన్ ప్రతినిధుల సదస్సులో పార్క్ హయత్ లో పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. వీరితో పాటు శ్రీధర్ బాబు కూడా హాజరయ్యారు.







# చేతగాని పాలనతో తెలంగాణ అగాథం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ఉద్యమ స్ఫూర్తి బీఆర్ఎస్ సొంతమని, దశాబ్దాలుగా పోరాటం చేసిన నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయిన తెలంగాణ సమాజానికి స్వరాష్ట్ర చైతన్యాన్ని, స్ఫూర్తిని నింపామన్నారు. రాష్ట్ర సాధనకు శాంతియుత పఃతాలో పోరాటాలు నడిపిన ఘన చరిత్ర బీఆర్ఎస్‌ది అని చెప్పారు. తొమ్మిదిన్నరేండ్లు జనరంజకంగా పాలించి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల ముఖ్య నేతలతో పార్టీ అధినేత కే చంద్రశేఖర్ రావు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఎర్రవెల్లిలో నివాసంలో జరిగిన సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న వివిధ సమస్యలను పార్టీ అధినేతకు బీఆర్ఎస్ నేతలు వివరించారు. గ్రామాల్లో పాలన కుంటుపడిందని, మెయింటెనెన్స్ లేక ట్రాక్టర్లు మూలనపడ్డాయని నేతలు చెప్పారు. సఫాయి కార్మికులకు జీతాలు ఇవ్వలేక పారిశుధ్యం పడకేసిందని తెలిపారు. అధికారంలోకి కోసం అలవిగాని హామీలు ఇచ్చి బూటకపు గ్యారంటీలతో వంచించిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని నేతలు చెప్పారు. బీఆర్ఎస్ తెచ్చిన పథకాలు అమలు చేయడం లేదని మండిపడుతున్నారని.. అలాగే రాష్ట్రంలోని పరిస్థితులపై కేసీఆర్‌కు నేతలు వివరించారు. అనంతరం కేసీఆర్ ఎంతో సహనంతో, ఓర్పుతో తీసుకున్న నిర్ణయాలు, కార్యాచరణను నేతలకు వివరించారు. వ్యవసాయంతో పాటు- సబ్బండ వర్గాలకు చేసిన సేవ మహోన్నతమైందని.. ప్రజలే కేంద్రకంగా, అభ్యున్నతే ధ్యేయంగా పని చేయడం బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమన్నారు. తాము ఏం కోల్పోయామో ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అర్థమైందని.. తెలంగాణ అంటే ఇతరులకు పొలిటికల్ గేమ్.. బీఆర్ఎస్‌కు మాత్రం ఒక టాస్క్ అన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, బీఆర్ఎస్ హయాంలో మండు వేసవిలోనూ చెరువులు, కుంటలు మత్తళ్లు దుంకాయని.. కాంగ్రెస్ పాలనలో జీవాలకు నీళ్లు దొరకని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. నీళ్లందక ఎండిన వరి పంటలను పశువుల మేతకు వదిలేస్తున్న దయనీయ స్థితిపై కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అసమర్థత మూలంగానే రైతులకు ఈ దుస్థితి దాపురించిందని కేసీఆర్ వాపోయారు. పల్లె, పట్టణ ప్రగతితో దేశ రాష్ట్ర, గ్రామీణ ఆర్థిక ప్రగతికి పట్టు-గొమ్మలుగా పరిఢవిల్లిన పల్లెలు.. నేడు కనీస ఆదరణ లేక కునారిల్లుతుండడంపై ఆవేదన చెందారు. ఇవాళ రాష్ట్రం ఎక్కడబోతే మాకేంది.. ప్రజలు ఏమైతే మాకేంది అన్న తీరున స్వార్థ రాజకీయ, అధికారమే పరమావధిగా కాంగ్రెస్ నాయకులు పని చేస్తున్నారన్నారు. ఇదే తెలంగాణ ప్రజల పాలిట శాపంగా మారిందని, కొత్త రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడిపినప్పుడు అన్నిరంగాల్లో అంధకార పరిస్థితులు.. ముఖ్యంగా విద్యుత్ రంగం పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని.. కరెంటు- తక్కువైతే ఇతర రాష్ట్రాల గిడ్ తీసుకునే పరిస్థితి ఉందన్నారు. అలాంటి పరిస్థితుల్లో పట్టు-దలతో తొమ్మిదినెలల్లో నేషనల్ గ్రిడ్ నిర్మించుకొని.. రాష్ట్రాన్ని కరెంటు- కష్టాల నుంచి గ-÷-టటె-క్కించుకున్నామన్నారు. 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందుబాటు-లోకి తెచుకున్నామని గుర్తు చేశారు.

## మంచి చేసే నాయకుడితో రాష్ట్రం అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** మంచి చేసే నాయకుడు ఉంటే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నామని, మొట్టమొదట దీపం పథకం తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశం అని అన్నారు. మహిళల కోసం డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చామని, ఆలోచన విధానంలో మార్పు రావాలని సిఎం కోరారు.దూరదృష్టితో ఆలోచిస్తే మంచి జరుగుతుందని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్లలో చంద్రబాబు పర్యటించారు.ముప్పాళ్లలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళి అర్పించారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నాయుకుడు విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు జరుగుతుందని చెప్పారు. డ్రైనేజీ సమస్య తీర్చేందుకు ఎన్ని నిధులు కావాలన్నా ఇస్తానని, భూగర్భ డ్రెయినేజీకి ఏర్పాట్లు చేస్తానని సిఎం వెల్లడించారు. జీవన ప్రమాణాలు పెంచుకోవాలనే మార్గదర్శులను తెచ్చామని, బంగారు కుటు-ంబాలను గుర్తించి ఆదుకుంటున్నామని తెలియజేశారు. తెలివి తేటలతో పనిచేస్తే కష్టపడాల్సిన అవసరం లేదని వివరించారు. జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని, జన్మభూమి పిలుపు ఇచ్చినప్పుడు అందరూ స్పందించారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. జన్మభూమి పిలుస్తుంది రావాలంటే ఎన్నో కార్యక్రమాలు చేశారని, ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలని అన్నారు. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించాలని సూచించారు. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తానని, తానెప్పుడు 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తానని చంద్రబాబు పేర్కొన్నారు. తాము ఆలోచన దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదని, పేదరిక నిర్మూలన జరగాలని అన్నారు. తలసరి ఆదాయం పెరగాలని ఆకాంక్షిస్తున్నామని.. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నామని, పేదలకు వైద్య సేవ కింద డబ్బులిచ్చి ఆదుకుంటు-న్నామని తెలిపారు. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చామని చెప్పారు. ఆర్థిక వ్యవస్థ చాలా ఇబ్బందికరంగా ఉందని, గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయిందని మండిపడ్డారు.

## వక్ఫ్ తరవాత క్రిష్టియన్లు టార్గెట్

దృష్టి క్రిష్టియన్ మైనార్టీలపై పడిందని కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. క్రైస్త్రవ మతమే ఆర్ఎస్ఎస్ తదుపరి టార్గెట్ అని అన్నారు. కాథలిక్ చర్చిలు దేశంలోనే అత్యధిక భూములు కలిగి ఉన్నాయని ఆర్ఎస్ఎస్ మౌత్‌పీస్ వెల్లడించిందని అన్నారు. వక్ఫ్ బిల్లుతో ముస్లింలపై దాడి జరుగుతుందని చెప్పాను. ఇప్పుడది భవిష్యత్తులో ఇతర మతాలను టార్గెట్ చేయడానికి మార్గం సుగమం చేస్తోంది. క్రిస్టియన్లను ఆర్ఎస్ఎస్ టార్గెట్ చేయడానికి ఎంతో సమయం పట్టకపోవచ్చు. అలాంటి దాడుల నుంచి మన ప్రజలను కాపాడుకోవాలంటే రాజ్యాంగం ఒక్కటే మార్గం. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మనందరి సమష్టి బాధ్యతని అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు-2025ని పార్లమెంట్ ఆమోదించింది. అయితే, ఆమోదం పొందినప్పటికీ దీనిపై రచ్చ ఆగడం లేదు.

# గచ్చిబౌలి భూములపై దుష్ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్,ఏప్రిల్5(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ యూనివర్సిటీ భూములను లాక్కున్నట్లుగా సోషల్ మీడియా నెట్ వర్క్ కృత్రిమంగా వివాదం సృష్టించటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, టీ-జీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కంచె గచ్చిబౌలి లోని సర్వే నెంబర్ 25లో ఉన్న భూముల్లో గత 25 ఏండ్లుగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్‌బీ తో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ-, ప్రైవేటు బిల్డింగ్‌లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ బిల్డింగ్ లను నిర్మించారు. వాటిని నిర్మించే టప్పుడు ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకు వచ్చారు. అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం లాంటి వివాదాలు కూడా లేవన్నారు. అలాంటప్పుడు అదే సర్వే నెంబర్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎందుకు వివాదాస్పదమైందని సమావేశంలో చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు-, లేనివి ఉన్నట్లు-గా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో



విస్తృతంగా ప్రచారం చేయటంతో ఈ వివాదం జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవాలు వెల్లడించే లోగా అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ స్థాయిలో వైరల్ కావటం ప్రభుత్వానికి సవాలుగా మారిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏకంగా నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడియోలు, బుల్డోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారు చేశారని పోలీసు అధికారులు సీఎంకు వివరించారు. వివిధ రంగాల్లో పేరొందిన ప్రముఖులు కూడా వాటినే నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయిందని అన్నారు. ఏకంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మిర్జా, రవీనా రండన్ లాంటి వాళ్లందరూ ఏఐ ద్వారా సృష్టించిన ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టు చేసి సమాజానికి తప్పుడు సందేశం చేరవేశారని సమావేశంలో చర్చ జరిగింది. ఈ భూములపై మొట్ట మొదటగా ఫేక్ వీడియో పోస్ట్ చేసిన జర్నలిస్ట్ సుమిత్ జా కొద్ది సేపట్లోనే తన పోస్టును తొలిగించి క్షమాపణలు చెప్పారని, కానీ మిగతా ప్రముఖులెవరూ ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారని అధికారులు అభిప్రాయపడ్డారు. కంచె గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు విసిరిందని ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఇదే తీరుగా ఇండో పాక్, ఇండో చైనా సరిహద్దుల్లాంటి వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తుల్లో యుద్ధాలు జరిగే ప్రమాదముంటుందని చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తయారు చేసే ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్ ను మించిన మహమ్మారిలాంటివని ఈ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కం-టె-ంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరఫున కోర్టుకు విజ్ఞప్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# కాంగ్రెస్ మళ్లీ అదే తప్పు చేస్తోందా?

(మొదటి పేజీ తరువాయి)

తిరగబడడం అప్పట్లో సంచలనం రేపింది. లగచర్లలో ఫార్మాసిటీని ఏర్పాటు చేసేందుకు భూసేకరణ చేపట్టిన రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. రైతులు, స్థానికులతో పాటు ప్రతిపక్షాల నుంచి పెద్ద ఎత్తున నిరసనలు తలెత్తడంతో అప్పటి ఉద్రిక్తతను బట్టి ప్రభుత్వం వెనక్కి తగ్గక తప్పలేదు. అక్కడ ఫార్మాసిటీ ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకొని, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు మళ్లీ నోటిఫికేషన్ ఇవ్వడంతో ఇది తమ విజయమని బీఆర్ఎస్ చెప్పుకుంటూ వచ్చింది. లగచర్లలో రైతుల నుంచి సేకరించిన భూముల్లో మొత్తం ఫార్మాసిటీ కాదు, ఇండస్ట్రియల్ కారిడార్ కూడా ఏర్పాటు చేయబోతున్న విషయాన్ని ముందు చెప్పకపోవడం కాంగ్రెస్ సర్కార్ చేసిన తప్పిదమనేది పొలిటికల్ వర్గాల భావన. రైతులకు ప్రభుత్వం ముందే విడమర్చి చెప్పి ఉంటే వ్యవహారం ఇంత దూరం వచ్చేది కాదని అప్పట్లో చర్చ జరిగింది. ఇక దిలావర్‌పూర్‌లో ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు వ్యతిరేకంగా రైతులు చేసిన ఆందోళన ఆర్డీవో మీద దాడిచేసే దాకా వెళ్లిన విషయం అందరికీ తెలిసిందే. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ పెద్ద ఎత్తున ఆందోళనకి దిగింది. అయితే ఇక్కడ ఇథనాల్ ఫ్యాక్టరీకి అనుమతులు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. దీనిపై ప్రభుత్వం ముందుగా క్లారిటీ ఇవ్వకపోవడం, మంత్రి సీతక్క రంగంలోకి దిగేవరకు కూడా అసలు విషయం బయటకు రాకపోవడం ప్రభుత్వం వైఫల్యమేనంటున్నారు నిపుణులు. ఈ పనేదో ముందే చేసి ఉంటే రైతుల్లో అంత వ్యతిరేకత వచ్చి రోడ్డెక్కేవాళ్ళు కాదనే అభిప్రాయం వ్యక్తవుతోంది. ఇక ఇప్పుడు కంచ గచ్చిబౌలి భూముల విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం అదే పొరపాటు చేసిందన్న గాసిప్స్ వినిపిస్తున్నాయి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పక్కన ఉన్న 400 ఎకరాల భూములను వేలం ద్వారా అమ్మాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావించింది. అక్కడ లేఅవుట్‌ను అభివృద్ధి చేసి ఐటీ, ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అయితే రేవంత్ సర్కార్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ హెచ్‌సీయూ విద్యార్థులు, సీపీఎం కార్యకర్తలు పెద్ద ఎత్తున గళం విప్పారు. ఆ తర్వాత పర్యావరణవేత్తలు, సినీరంగ ప్రముఖులు ఎంటరయ్యారు. అభివృద్ధి కోసం అడవులను నరికివేస్తారా అనే ప్రశ్నను ప్రజల్లోకి తీసుకెళ్లారు. పర్యావరణాన్ని నాశనం చేయవద్దనే వాదన అందరి నోట ఉబికివచ్చింది. ఈ విషయం హైకోర్టు నుంచి సుప్రీం కోర్టు దాకా వెళ్లడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది.

## కాంగ్రెస్, బిఆర్ఎస్‌లది ఫెవికాల్ బంధం

హైదరాబాద్,ఏప్రిల్5(ఆర్ఎన్ఎ): తెలంగాణలో బీజేపీ ఒక్కటే ప్రజా సమస్యలపై పోరాటం చేస్తోందని, మిగతా పార్టీలన్నీ కాంగ్రెస్‌తో చేతులు కలిపాయని బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. పార్లమెంట్ వేదికగా ఆయా పార్టీల బంధం బయటపడిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ బయట తిట్టుకుంటూ ఎంఐఎంతో అంతర్గతంగా కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. చెన్నైలో ఆ రెండు పార్టీలూ ఒకే వేదిక పంచుకోవడంతోనే వారి మధ్య బంధం బయటపడిందని విమర్శనాస్త్రాలు సంధించారు. బీజేపీ అన్ని ఎన్నికల్లో విజయం సాధిస్తుండటంతో తమకు పుట్టగతులు ఉండవని కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏకమవుతున్నాయని మండిపడ్డారు. గ్రాడ్యుయేట్, టీ-చర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ఇద్దరూ కలిసి కుట్రలు చేశారని సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ పోటీ- చేయకుండా పరోక్షంగా మజ్లిస్ గెలిచేందుకు తోడ్పాటు- అందించారని మండిపడ్డారు. ఈ మూడు పార్టీల కుట్రా రాజకీయాలను ప్రజలు తిప్పికొడతారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన అంశం పెద్దగా ప్రయోజనం ఇవ్వకపోవడంతో భాష పేరుతో వైషమ్యాలు సృష్టిస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. దానికి కుట్రదారులుగా సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కేటీ-ఆర్ పనిచేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ-రేసింగ్ విషయంలో ఆరోపణలు చేసి అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ఆ అంశాలనే పక్కన పెట్టిందని ధ్వజమెత్తారు. వక్ఫ్ బోర్డు పేరుతో ఏళ్లపాటు- పేదల భూములు దోచుకున్నారని ఎంపీ లక్ష్మణ్ ఆరోపించారు. అలాంటి వారి వల్ల పస్మంద, షియా, బోరా ముస్లిం సమాజాలు ఇంకా పేదరికంలో మగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని పేదరికం నుంచి బయటపడేందుకు ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న పనులకు సహకరించాల్సింది పోయి ఆ పార్టీలన్ని కలిసి వ్యతిరేకించాయని మండిపడ్డారు. కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలతో ముస్లిం ప్రజలను మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. పార్లమెంట్ పాస్ చేసిన వక్ఫ్ బిల్లుపై పేద ముస్లింలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇదో చారిత్రాత్మకమైన బిల్లన్నారు.తెలంగాణలో 77,538 ఎకరాల వక్ఫ్ భూములు ఉంటే ఇప్పుడు 57 వేల ఎకరాలు ఆక్రమణకు గురయ్యాయని అధ్యయనంలో తేలిందని చెప్పుకొచ్చారు. ఎంఐఎం నేతలు వక్ఫ్ ఆస్తులను నోటరీ డాక్యుమెంట్లతో లీజులకు ఇచ్చి దోచుకున్నారనే విషయం సైతం బట్టబయలు అయ్యిందని అన్నారు. నూతన చట్టం అమలైన తర్వాత బడాబాబులు వక్ఫ్ ఆస్తులు ఎలా దోచుకున్నారో తెలుస్తుందని హెచ్చరించారు.

## రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం

ప్రభుత్వం తరపున పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. వివిధ దేశాల ఉత్పత్తులపై అమెరికా సుంకాలు విధిస్తోందని చెప్పారు. పలు దేశాల పారిశ్రామికవేత్తలు భారత్ వైపు చూస్తున్నారని, పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. తెలంగాణ ఎంఎస్ఎంఈలు ప్రపంచస్థాయిలో సత్తా చాటేలా ప్రత్యేక పాలసీ ఉందని పేర్కొన్నారు. జహీరాబాద్ నిమ్జ్ లో పెట్టుబడులకు 6 అంతర్జాతీయ కంపెనీలు ముందుకొచ్చాయని, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రోత్సహించి రైతులను వ్యాపారవేత్తలుగా మార్చుతామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. పరిశ్రమల ఏర్పాటు-కు తెలంగాణలో ఉన్న అనుకూలతలను వివరించి, ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల అధికార ప్రతినిధులను ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు-కున్న అనుకూలతలు, ప్రభుత్వం తరపున పారిశ్రామికవేత్తలకు అందించే ప్రోత్సాహకాలను వివరించారు. వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాలను విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఒక రకంగా మనకు మేలే చేస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టు-బడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపే చూస్తున్నారన్నారు. ఈ పరిణామాన్ని అనుకూలంగా మార్చుకుని ఎక్కువ పెట్టు-బడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు.

## సీతారాముల కల్యాణము చూతము రారండి!

(మొదటి పేజీ తరువాయి)

ఆ వివాహ వేడుక వివరాలు.. ఉదయం 9:30 గంటల తర్వాత శంఖు, చక్ర, ధనుర్బాణాలను ధరించి సీతమ్మతో కూడిన రాముడి ఉత్సవ విగ్రహాలను ఆలయం నుంచి పల్లకీలో వెలుపలకు తీసుకొస్తారు. కల్యాణ వేదిక మీదకు వెళ్తున్న సీతారాములకు భజంత్రీలు, కోలాటం, సంప్రదాయ నృత్యాలతో భక్తజనం స్వాగతం పలుకుతారు. జై శ్రీరామ్ నినాదాల నడుమ మిథిలా స్టేడియంలోని కల్యాణ మండపానికి స్వామి, అమ్మవార్లు చేరుకుంటారు. కల్యాణ మండపానికి చేరుకున్న సీతారాములు, లక్ష్మణుడిని అక్కడ వేంచేపు చేస్తారు. కల్యాణ వేడుకలకు ఎలాంటి విఘ్నాలు రాకుండా ముందుగా విశ్వక్సేన పూజ నిర్వహిస్తారు. పుణ్యాహవచన మంత్రాలతో కల్యాణ వేడుకలకు ఉపయోగించే స్థలం, వస్తువులు, ప్రాంగణం, వేడుకలో పాల్గొనే వారిని మంత్ర జలంతో శుద్ధి చేస్తారు. శ్రీయోద్వాహము నిర్వహించి అప్పటివరకు మండపంలోనే ఉన్న సీతమ్మను శ్రీరాముడికి ఎదురుగా కూర్చుండబెడతారు. శ్రీరాముడు సింహాసనంపై ఆసీనులు కాగా సీతమ్మ గజాసనంపై ఆసీనులవుతారు. సీతారాముల వంశగోత్రాల ప్రవరలు చెబుతారు. సీతారాములు ఎదురెదురుగా కూర్చున్న తర్వాత ద్వాదశ దర్భలతో తయారుచేసిన యోక్త్రంతో సీతమ్మకు యోక్త్రా బంధనం చేస్తారు. ఇలా చేయడం వల్ల గర్భస్థ దశలో కలిగే దోషాలు తొలగిపోతాయని శాస్త్రం చెబుతోంది. మరోవైపు శ్రీరాముడు గృహస్థాశ్రమంలోకి వెళు తున్నాడనే దానికి సూచనగా యజ్ఞోపవీతధారణ చేస్తారు. యజ్ఞోపవీతధారణ, యోక్త్రాబంధన కార్యక్రమాలు జరిగిన తర్వాత శ్రీరాముడి పాదప్రక్షాళనతో వరపూజ నిర్వహిస్తారు. కల్యాణం కోసం ప్రత్యేకంగా తయారు చేసిన వస్త్రాలను సీతారాములకు ధరింపజేస్తారు. అనంతరం రామదాసు చేయించిన చింతాకు పతకం సీతమ్మకు, పచ్చలహారం రామయ్యకు అలంకరిస్తారు. లక్ష్మణుడికి రామమాడను ధరింపజేస్తారు. సీతారాములకు తేనె, పెరుగు కలిపిన మధుపర్కంతో నివేదన చేస్తారు రాష్ట్ర ప్రభుత్వం తరఫున, శృంగేరీ పీఠంలతో పాటు భక్తరామదాసు, తూము నర్సింహదాసు వంశస్తుల తరఫున వధూవరులకు పట్టు వస్త్రాల సమర్పణ ఉంటుంది. వేదమంత్రాలను ఉచ్ఛరిస్తూ కన్యాదానం సందర్భంగా భూదానం, గోదానం చేస్తారు. అనంతరం మహాసంకల్పం, చూర్ణిక పఠనం గావిస్తారు. మంగళాష్టకాలు జపిస్తూ శ్రీరాముడికి సంబంధించి ఎనిమిది శ్లోకాలను, సీతమ్మకు సంబంధించి ఎనిమిది శ్లోకాలను పఠిస్తారు. ఈ మంగళాష్టకంలో వధూవరులకు సంబంధించిన ఏడు తరాల వివరాలను, ఘనతలను తెలియజేస్తారు.

# ప్రజలకు సేవ చేయడమే పోలీసుల లక్ష్యం

**యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**

**పిల్లలను ప్రయోజకులుగా మార్చాలి**

**గొడవలు, నేరాలకు పాల్పడితే కేసులు తప్పవు:**

**సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహా**





క్రైమ్ మిర్రర్, సూర్యాపేట బ్యూరో : ప్రజలకు మరింత సేవ చేయడమే లక్ష్యంగా పోలీసు శాఖ పనిచేస్తుందని సూర్యాపేట జిల్లా ఎస్పీ, ఐపీఎస్ అధికారి నరసింహా అన్నారు. సూర్యాపేట పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ ప్రజలు అపరిచితులకు ఎలాంటి గుర్తింపు కార్డులు ఇవ్వొద్దని సూచించారు. ఆధార్, పాన్, లైసెన్స్, ఓటర్ కార్డు వంటి వ్యక్తిగత వివరాలు అపరిచితులకు ఇస్తే సైబర్ కేటుగాళ్లు రెచ్చిపోయే ప్రమాదం ఉందన్నారు. ఇతర రాష్ట్రాల్లో బ్యాంక్ ఖాతాలు తెరిచి నేరాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. ప్రజలు తమకు తెలియకుండానే కేసుల్లో చిక్కుకునే ప్రమాదం ఉందని, సైబర్ మోసాలకు గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. తక్కువ పెట్టుబడికి ఎక్కువ డబ్బు అనే కేటుగాళ్లు మాటలు నమ్మొద్దని, ఎవరికీ డబ్బులు చెల్లించవద్దని కోరారు. అలాగే అసాంఘిక కార్యకలాపాల ప్రభావం భవిష్యత్‌లో పిల్లలపై పడుతుందన్నారు. కాలనీల్లోకి గంజాయిలాంటి మాదకద్రవ్యాలు రానివ్వొద్దన్నారు. పిల్లల అలావాట్లపై నిఘా ఉంచాలన్నారు. సమయ పాలన లేకపోతే పిల్లలను మందలించి సక్రమ మార్గంలో నడిపించాలన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థిక క్రమశిక్షణతో అభివృద్ధి పథంలో నడవాలని ఎస్పీ నరసింహ సూచించారు. ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడానికే తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్డన్ సెర్చ్‌లో ఇద్దరు సీఐలు, ఐదుగురు ఎస్ఐలు, సోషల్ పార్టీ సిబ్బంది, డాగ్ స్క్వాడ్‌సహా మొత్తం 100 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. తనిఖీల్లో భాగంగా సరైన అనుమతి పత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలు, ఐదు ఆటోలు, అక్రమంగా నిల్వ ఉంచిన 9.5 లీటర్ల మద్యం, 17 బీర్ బాటిల్స్ సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐలు వీర రాఘవులు, రాజేశేఖర్, ఎస్ఐలు ఆంజనేయులు, సాయిరాం, శ్రీకాంత్, ప్రవీణ్ కుమార్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పి-4కు అనూహ్యస్పందన

**పదికోట్లు ప్రకటించిన ప్రసాద్ సీడ్స్ అధినేత**

ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుతో పీ-4కు అనూహ్య స్పందన లభిస్తోంది. సొంత నిధులతో కొమ్మమూరు లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి ప్రసాద్ సీడ్స్ అధినేత సంసిద్ధత వ్యక్తం చేశారు. లిఫ్ట్ స్కీమ్ నిర్మాణానికి రూ.10 కోట్ల వితరణ చేస్తామని ప్రసాద్ సీడ్స్ ఛైర్మన్ ప్రసాద్ స్పష్టం చేశారు. కొమ్మమూరు లిఫ్ట్‌తో గుంటూరు జిల్లా కాకుమాను మండలంలో 5,315 ఎకరాలకు తాగునీటి స్థిరీకరణ కానుంది. రైతుల కోసం లిఫ్ట్ నిర్మాణానికి ముందుకు వచ్చిన ప్రసాద్ ఔదార్యాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. సమన్వయం చేసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులను సీఎం ఆదేశించారు.

# రామానాయుడు స్టూడియోస్‌కు నోటీసులు

**వివరణ తరవాత ప్రత్యక్ష చర్యలు**

**విశాఖపట్టణం, (క్రైమ్ మిర్రర్):** విశాఖపట్నంలోని రామానాయుడు స్టూడియోకు నోటీసులు జారీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రెండు వారాల సమయం ఇస్తామని, వారి వివరణ తర్వాత చర్యలు ఉంటాయని అన్నారు. రామానాయుడు స్టూడియోకు చిత్ర నిర్మాణ పరిశ్రమ, స్టూడియో నిర్మాణం కోసం ప్రభుత్వం 34 ఎకరాలకు పైగా భూమిని కేటాయించింది. అందులో 15.17 ఎకరాలు హౌసింగ్ లేఅవుట్ కోసం మార్పు చేయాలని స్టూడియో యాజమాన్యం కోరింది. అది నిబంధనలకు విరుద్ధమని.. నోటీ-సులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ వివరించారు. రామానాయుడు స్టూడియోకు కేటాయించిన భూముల వ్యవహారంపై ఇటీ-వల రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. నివాస స్థలాలుగా మార్పు చేయాలని తలపెట్టిన 15.17 ఎకరాల భూ కేటాయింపు రద్దు చేయాలని నిర్ణయించింది. నిర్దేశిరచిన ప్రయోజనం కోసం ఇచ్చిన భూమిని అప్రయోజనం కోసం వినియోగిస్తే రద్దు చేయాలన్న సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం.. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోదియా ఉత్తర్వులు జారీ చేశారు. సిసోదియా ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ తాజాగా నోటీ-సులు జారీ చేసేందుకు సిద్ధమయ్యారు.

# 6వేల అప్పకోసం మహిళ హత్య

**హత్య కేసును ఛేదించిన పోలీసులు**

**వికారాబాద్, (క్రైమ్ మిర్రర్):** 6 వేల అప్పు తిరిగివ్వలేదని.. ప్రియుడితో కలిసి మహిళను హత్య చేసింది మరో మహిళ. వికారాబాద్ జిల్లాలో మహిళ దారుణ హత్యకు గురైంది. వికారాబాద్ జిల్లా పెద్దేముల్ లో జరిగిన హత్య మిస్టరీని పోలీసులు ఛేదించారు. నిందితులను పట్టుకున్న పోలీసులు.. బొంరాస్పేట్ మండలం చౌదర్పల్లికి చెందిన ఈర్లపల్లి యశోద హత్య కేసును పోలీసులు చేధించారు. పరిగి మండలం రామ్ రెడ్డి పల్లి తండాకు చెందిన అనిత, దోమ మండలం ఉట్పల్లికి చెందిన గోపాల్ హత్య చేసినట్లు- పోలీసులు గుర్తించారు. అనిత, గోపాల్ అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. అనిత గోపాల్ మధ్య కొంతకాలంగా అక్రమ సంబంధం కొనసాగుతున్నట్లు- పోలీసులు తెలిపారు. యశోద కొంతకాలం క్రితం అనిత దగ్గర రూ. 6 వేలు అప్పు తీసుకున్నది. యశోదను అప్పు తిరిగి చెల్లించాలని పలుమార్లు అనిత అడిగింది. డబ్బులు ఇవ్వకపోవడంతో యశోద హత్యకు ప్రియుడు గోపాల్ తో కలిసి ఎ÷-లాన్ చేసింది. హత్య చేసి యశోద ఒంటిపై ఉన్న బంగారం కాజేయాలని కుట్ర పన్నారు. ఈనెల 1న అప్పు విషయం మాట్లాడదామని యశోదకు ఫోన్ చేసి గోపాల్ రప్పించాడు. ముగ్గురు కలిసి మద్యం సేవించి.. యశోద అకస్మారక స్థితికి వెళ్ళిన తర్వాత ఆమె చీరతో మెడకు చుట్టి హత్య చేశారు. అనంతరం గోపాల్, అనిత మృతురాలి ఒంటిపై ఉన్న నగలు దోచుకున్నారు. ఆ తర్వాత గోపాల్, అనిత పెద్దేముల్ సమీపంలోని కోటిపల్లి కాలువలో యశోద మృతదేహాన్ని పారేసి.. ముఖంపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. రూ. 6 వేలు అప్పు తీర్చనందుకు హత్య చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## 30వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం

**కొత్తగా 20 వేల జీవనోపాధి యూనిట్ల ఏర్పాటు**

**మెప్మా వెబ్ సైట్, మెప్మా మొబైల్ యాప్ ప్రారంభించిన మంత్రి**

**విజయవాడ, (క్రైమ్ మిర్రర్):** ఈ ఆర్థిక సంవత్సరంలో 30వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేయడమే లక్ష్యంగా మెప్మా ప్రణాళిక రూపొందించింది. ప్రస్తుతం ఉన్న పదివేల జీవనోపాధి యూనిట్లతో పాటు కొత్తగా 20 వేల జీవనోపాధి యూనిట్లను ఏర్పాటు చేసేందుకు మెప్మా ప్రణాళిక రూపొందించింది. తొమ్మిది రకాల జీవనోపాధి యూనిట్లను రూపొందించింది. విజయవాడలో మెప్మా వన్ డే వర్క్ షాప్ నిర్వహించారు. మహిళాకాశం పేరిట మెప్మా వెబ్ సైట్, మెప్మా మొబైల్ యాప్ ను మంత్రి నారాయణ ప్రారంభించారు. మహిళా వ్యాపారుల అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక లక్ష్యంతో వర్క్ షాప్ నిర్వహించారు. వన్ డే వర్క్ షాప్ కి మెప్మా డైరెక్టర్ తేజ భరత్, మంత్రి నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. ఇన్ని సంవత్సరాల తరువాత కూడా డ్వాక్రా సంఘాలు, మెప్మా డేటాను పర్ఫెక్ట్ గా ఉంచుకున్నారు.. ప్రభుత్వం నుంచి ఏం ఇవ్వాలన్నా డేటా పర్ఫెక్ట్ గా ఉండాలి.. ఈ రోజు ఐదు వెబ్‌సైట్ లు ప్రారంభించాం.. 2047 నాటికి ప్రతి ఇంట్లో ఒక వ్యాపారవేత్త వుండాలని సీఎం చంద్రబాబు లక్ష్యం.. గతంలో ఇసుక కాంట్రాక్టులు డ్వాక్రా గ్రూపులకు ఇచ్చారు.. కొన్ని అనివార్య కారణాలవల్ల అది అమలు జరుగలేదు.. 80 వేల సంఘాలకు 8 కోట్లు ఇవ్వాలనే ఆలోచనతో ఉన్నాం.. 26 జిల్లాలలో మీటింగ్‌లు పెట్టాలని అనుకుంటున్నాం.. 2029 నాటికి సాధ్యమైనంత మేరకు మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేస్తామని మంత్రి నారాయణ వెల్లడించారు. 2029 నాటికి సాధ్యమైనంత మేరకు పారిశ్రామిక వేత్తలను చేస్తామని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా మెప్మా అధికారులు ఏపీ సచివాలయంలో ఘనంగా సన్మానించారు.

# రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యం

**జపాన్‌లో వారం రోజుల పర్యటన**

**15నుంచి సిఎం రేవంత్ బృందం పర్యటన ఖరారు**



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు రప్పించడమే లక్ష్యంగా సిఎం రేవంత్‌రెడ్డి మరోమారు విదేశీ పర్యటనకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి జపాన్ టూర్ షెడ్యూల్ దాదాపు ఖరాయ్యింది. ఏప్రిల్ 15వ తేదీ నుంచి సిఎం రేవంత్‌రెడ్డి జపాన్‌లో పర్యటించనున్నారు. ఏప్రిల్ 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు 'ఒకాసా ఎక్స్‌పో2025'కు సిఎం రేవంత్ హాజరుకానున్నారు. సిఎం రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఇతర అధికారులు ఈ పర్యటనకు వెళుతున్నారు. సిఎం బృందం ఏయే కంపెనీల ప్రతినిధులతో భేటీ- కావాలన్న దానిపై అధికారులు ప్రణాళికలను రూపొందిస్తున్నారు. దీంతోపాటు- జపాన్‌లో జరిగే పలు ఒప్పందాలపై చర్చించడానికి అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. దాదాపు ఎనిమిది రోజుల పాటు- సిఎం రేవంత్‌రెడ్డి జపాన్ పర్యటనలో పాల్గొననున్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ ఆధారిత అభివృద్ధితో పాటు పెట్టు-బడులను రాష్ట్రానికి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటులో సాంకేతిక అభివృద్ధిని అధ్యయనం చేయడంతో పాటు- దాని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారిని కోరే అవకాశం ఉందని అధికారికవర్గాలు తెలిపాయి. మరోవైపు ఒసాకాలో జరిగే 'ఇండస్ట్రియల్ ఎక్స్ పో-2025'లో సిఎం రేవంత్ టీ-మ్ పాల్గొంటుంది. ఈసారి జపాన్ టూర్ వల్ల రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి పెరగడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఈ పెవిలియన్‌ను అన్ని రాష్ట్రాలు సంయుక్తంగా వినియోగించుకుంటూ, ప్రతి రాష్ట్రానికి రోజు వారీగా - టైమ్ స్లాట్ కేటాయించనున్నారు. తెలంగాణకు ప్రత్యేకంగా రెండు రోజుల పాటు అవకాశం లభించింది. ఈ సందర్భంగా తెలంగాణలోని పెట్టుబడి అవకాశాల గురించి అక్కడి పారిశ్రామికవేత్తలకు తెలియజేయనున్నారు. ఈ ఎక్స్ పోకి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరుకానున్నారు. కేంద్రం కేటాయించిన పెవిలియన్‌లో తెలంగాణ ప్రభుత్వ స్టాల్‌ను ఏర్పాటు- చేయనున్నారు. ఇది రాష్ట్రానికి పెట్టుబడుల రాబాటలో కీలకంగా మారే అవకాశం ఉంది. ఈ ఏడాది దావోస్ పర్యటనలో పలు కంపెనీలను పెట్టుబడుల నిమిత్తం తెలంగాణకు ముఖ్యమంత్రి ఆహ్వానించిన విషయం తెలిసిందే. జపాన్ పర్యటన తర్వాత జూన్ లేదా జూలైలో సిఎం రేవంత్‌రెడ్డి అమెరికాకు వెళ్లనున్నారు. అక్కడి నుంచి పెట్టుబడులను ఆహ్వానించడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇక మరోవైపు, ఇటీవల వైరల్ అయిన హెచ్సీయూ భూముల అంశం గురించి మీడియా ప్రశ్నించగా, మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ ... ఆ విషయం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉంది, కాబట్టి నేను దానిపై మాట్లాడలేనని పేర్కొన్నారు.

# బిసిలంటే కాంగ్రెస్‌కు చిన్నచూపు

**అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటులో నిర్లక్ష్యం**

**విగ్రహసాధనకు 8న ఇందిరాపార్క్ వద్ద దీక్ష**

**విగ్రహ సాధనాదీక్ష పోస్టర్ ఆవిష్కరనలో కవిత**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలంటే చిన్నచూపని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటులో జాప్యమెందుకని నిలదీశారు. శనివారం ఉదయం తన నివాసంలో బీసీ సంఘాల నాయకులతో కలిసి పూలే విగ్రహ సాధన దీక్ష పోస్టర్ ఆవిష్కరించారు. ఈనెల 8న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న విగ్రహ సాధన దీక్షకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అణచివేత, పీడన, అంటరానితనం లాంటి రుగ్మతలపై జీవితాంతం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని.. ఆయన విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు- చేసి గౌరవించుకుందామని తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పలు సందర్భాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని గుర్తు చేశారు. అయినా ప్రభుత్వం మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహ ఏర్పాటు-లో ఉద్దేశ్యపూర్వకంగా జాప్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పద్ధతిలో ఒత్తిడి పెంచేందుకే విగ్రహ సాధన దీక్ష చేపడుతున్నా మని అన్నారు. బీసీలకు స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేశామని ప్రచారం చేసుకుంటు-న్న కాంగ్రెస్ ప్రభుత్వం.. పెంచిన రిజర్వేషన్ల అమలులో కోసం చిత్తశుద్ధితో ప్రయత్నించడం లేదన్నారు. అసెంబ్లీ, కౌన్సిల్ లో రిజర్వేషన్‌లు పెంచుతూ బిల్లు పాస్ చేసినా కేంద్ర ప్రభుత్వం వద్దకు ఎందుకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లడం లేదో సమాధానం చెప్పి తీరాలన్నారు. కేంద్ర వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తే బీసీ రిజర్వేషన్ల పెంపుపై అన్ని పార్టీలు కేంద్రంపై ఒత్తిడి పెంచుతాయన్న భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెనుకంజ వేస్తున్నారని అన్నారు.



## ఎడిటోరియల్



# సత్యమే రామాయణ విశిష్టత

### లక్షల ఏళ్లయినా చెదరని సత్యనిష్ట

లోకంలో సత్యమే భగవత్ స్వరూపం. ఆ భగవంతుడే రామచంద్రుడి రూపంలో భూమ్మీద అవతరించాడు. ఆయన ఆచరణంతా సత్యమే. ఆయన ఆయుధమూ సత్యమే. అందుకే లక్షల ఏళ్లయినా రామాయణం చెక్కు చెదరలేదు.రామాయణ కథకు ఇంతటి ప్రాచుర్యం ఎందు కొచ్చిందంటే అది సత్యానికి ఉన్న ప్రాధాన్యం వల్లనే అని గుర్తించాలి. అది ఎలా సత్యమైంది అనంటే దానికి సాక్షి పురుషోత్తముడైన శ్రీరామచంద్రుడే. రామాయణ అవతరణ విశేషాలను పరిశీలిస్తే ఈ విషయాలన్నీ అవగతమవుతాయి. సంపదలన్నీ సత్యం మీదనే ఆధారపడి ఉంటాయి. అన్నింటికీ సత్యమే ఆధారం. సత్యంకంటే శ్రేష్ఠమైనది సృష్టిలో ఇంకొకటి ఏదీ లేదు. వేదవేదాంగాలు, సకల శాస్త్రాలు సత్యం మీదనే ఆధారపడి ఉన్నాయి. లోకమంతా సత్యాన్ని ఆశ్రయించి ఉంటుంది. రుషులు, దేవతలు శ్రేష్ఠమైనది సత్యమేనని భావిస్తూ సత్యాన్ని అనుసరిస్తుంటారు. అందుకే లోకంలోని సత్యవాదులు మాత్రమే భగవంతుడి నిలయమైన పరంధామానికి చేరుతుంటారు. శ్రీరామచంద్రుడు రూపుదాల్చిన సత్యస్వ రూపుడు అని రామాయణం ప్రతిపాదిస్తుంది. ఆ స్వామి తన తండ్రిని సత్యసంధుడిగా చేయటమే తన ముఖ్యకర్తవ్యమని రామాయణంలో వివరించి చెప్పాడు. సత్యలోకప్రభువు, స్వయంభువు అయిన బ్రహ్మదేవుడు స్వయంగా వాల్మీకి మహర్షికి సాక్షాత్కరించి రామాయణాన్ని రచించమని ప్రేరేపించాడు. అంతేకాదు శ్రీరామ చరిత విశేషాలన్నీ వాల్మీకి మహర్షికి సహజంగానే స్ఫురిస్తూ ఉంటాయని ఆ మహర్షికి వరాన్ని కూడా ఇచ్చాడు. ఆ వర ప్రభావంతో రామచరితమంతా స్పష్టంగా వాల్మీకి కళ్లముందు

కనిపించింది. ఆ విశేషాలన్నిటినీ రామచంద్రప్రభువు రాజ్యమేలే రోజుల్లోనే ఆ మహర్షి చక్కగా శ్లోకబద్ధం చేశాడు. అంతేకాదు ఆ శ్రీరామచంద్రుడి కుమారులైన కుశలవులిద్దరికీ ఆ శ్లోకాలన్నీ కంఠస్థం అయ్యేలా చెప్పాడు. దానితోపాటుగా ఆ సోదరుల చేతనే రాబోయే సంఘటనలతో సహా ఆ వృత్తాంతాన్నంతా పాడించాడు కూడా. కుశలవులు రామాయణాన్ని గానం చేసింది ఏ మారుమూల ప్రదేశంలోనో, రాముడి విషయాలు తెలియని ఏ ఒకరిద్దరి దగ్గరో కాదు సాక్షాత్తూ శ్రీరామచంద్రప్రభువు నిండు కొలువు తీరి ఉన్నప్పుడే. దానంతటినీ రాముడు చక్కగా విన్నాడు. ఎవరైనా ఓ వ్యక్తి తనకు సంబంధించిన విషయాలను తన ఎదుట ఇతరులు వివరించి చెబుతున్నప్పుడు ఆ విషయాలు తనకు సంబంధించినవి కాకపోతే వాటిని ఖండిస్తాడు. కుశలవులు గానం చేసిన తన చరితం ఆసాంతం రాముడు విన్నాడు. వాటిలో ఏవైనా అసత్యాలు, కల్పనలు ఉంటే సత్యవాక్యపాలకుడైన రాముడు కచ్చితంగా ఆనాడు వాటిని ఖండించి ఉండేవాడు. రాముడే కాదు రాముడితోపాటు ఆ నిండుసభలో ఇంకా ఎందరెందరో ప్రముఖులు, రాముడి విషయాలన్నీ తెలిసినవారు కూడా ఉన్నారు. వారు కూడా కుశలవులు గానం చేసిన విషయాలలో దోషాలున్నాయని, అసత్యాలు ఉన్నాయని, కల్పనలు ఉన్నాయని అనలేదు. ఇదే రామాయణం సత్యమైనదని, అసలు సత్యమే రామాయణమని నమ్మేందుకు గీటురాయి. అలా సత్యవాక్య పాలకుడైన

రామచంద్రుడి ఆమోదముద్ర ఆ మహాకావ్యానికి లభించింది. రామాయణంలో కథానాయకుడు, సత్యస్వరూపుడు అయిన రామచంద్రుడి లీలావిశేషాలు తెలుసుకొన్నవారికి తమ జీవితాలలో సత్యాన్నే అనుసరించాలన్న సంకల్పం కనిపిస్తుంది. అందుకే రామాయణం నిత్యపారాయణ గ్రంథమైంది. రాముడు భగవంతుడి అవతారమే అయినా లోకానికంతటికీ ఆదర్శప్రాయుడైన ఒక మహాపురుషుడయ్యాడు.

# రామో విగ్రహవాన్ ధర్మః

**రామో విగ్రహవాన్ ధర్మః అన్నారు. అంటే మూర్తీభవించిన ధర్మస్వరూపుడు శ్రీరామచంద్రుడు. మానవుడు ఎలా నడుచుకోవాలో..ఎలా ఉండాలో చెప్పిన మార్గమే రామాయణం. వాల్మీకి మహర్షి రామాయణం కావ్యాన్ని అందించి ప్రపంచానికి మార్గం చూపిన మహానుభావుడు. రాముడు ఎంతగొప్పవాడో... రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి కూడా అంతే గొప్పవడాని చెప్పాలి.**



భూమ్మీద రాముడు మానవుడిగా నడయాడి ధర్మాన్ని ఆచరించి చూపిన మహానుభావుడు. అందుకే మహాత్ముడైన రాముడి నడక నేటికీ అనుసరణీయంగా మారిందని చెప్పుకుంటుంటాం. అవతార పురుషుడుగా, మానవాళికి మంచి మార్గాన్ని చూపేందుకు మనిషి రూపంలో భూమి మీద జన్మించిన మహావిష్ణువు ఎందరికో ఇలువేల్పుగా నిత్యం నీరాజనాలందుకుంటున్న వాడు శ్రీరామ చంద్రప్రభువు. సాక్షాత్తు శ్రీమహావిష్ణువు మానవుడిగా అవతరించిన అవతారం రామావతారం. రామాయణ కాలాన్ని త్రేతాయుగంగా చెప్పుకుంటున్నా అది ఎప్పుడు జరిగిందన్నది ఇప్పటికీ లెక్క కట్టలేకున్నా, ఆ సీతారాములు మాత్రం నిత్యం మన ఇళ్లలో కొలువై ఉంటున్నారు. వాల్మీకి మహర్షి విరచిత రామాయణ మహాకావ్యానికి అంతటి ఉత్కృష్టత ఉంది. శ్రీమహావిష్ణువు పరిపూర్ణ మానవుడిగా దాల్చిన అవతారం శ్రీరామావతారం. మానవ రూపంలో భూమిపై అడుగుపెట్టిన ఆ దివ్యమూర్తి పురుషోత్తముడిగా ఎలా ఉండాలో ఆచరణలో చూపించాడు. చైత్ర మాసం నవమినాడు జన్మించిన శ్రీరాముడు ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా రామరాజ్యాన్ని నెలకొల్పాడు. రామాయణం సకల ధర్మాలకు నిధి. రామాయణ కథానాయకుడు ధర్మాలన్నీ మూర్తీభవించినట్లున్న శ్రీరామచంద్రుడు. ఇంతటి సకల ధర్మసారం కనుకనే రామాయణం నేటికీ ధర్మాలన్నిటికీ ప్రామాణిక మైంది.వాల్మీకి శోకంతో చెప్పిన శ్లోకం ఛందోబద్ధ మైనదని, దాన్ని అనుసరించి రామాయణ మహాకావ్యాన్ని రచించమని బ్రహ్మ అన్నాడు. లోకంలో పర్వతాలు, నదులు,సముద్రాలు ఉన్నంత కాలం రామాయణం విరాజిల్లుతూ శాశ్వత కీర్తిని సంపాదించుకొని ఉంటుందని చెప్పాడు. మహర్షి వాల్మీకి ఆదికవే కాక వేదాంతి, దార్శనికుడు, తపస్వి, ప్రజలకు మార్గదర్శకుడు కూడా. అలాంటి వాల్మీకి రామాయణ రచన కోసం బ్రహ్మ నుంచి ప్రేరణ పొందాడు. ఓ రోజున ఆయన శిష్యులతో కలిసి తమసా నదీ తీరానికి స్నానం కోసం వెళ్లినప్పుడు క్రౌంచపక్షుల జంటలోని మగపక్షిని ఓ వేటగాడు బాణంతో కొట్టాడు. ఆ దెబ్బకు ఆ పక్షి కిందపడి ప్రాణాలను విడిచింది. ఆ దృశ్యాన్ని చూసిన మహర్షి హృదయం కరుణ రసంతో ద్రవించింది. కళ్లు చెమ్మగిల్లాయి. కంఠం గద్గదమైంది. వెంటనే 'మానిషాద' అనే శ్లోకం ఆయన నోటివెంట అప్రయత్నంగా వచ్చింది. మనసు ఎంతో కల్లోలమైంది. ఆ పరి÷-థసితులలో మరోసారి బ్రహ్మదేవుడు వాల్మీకికి ధైర్యం చెప్పి ఆశీర్వదించాడు. బ్రహ్మదేవుడి ఆ మాటలు వాల్మీకికి మరింత ప్రేరణనిచ్చాయి. ఆ వెంటనే ఆయన యోగాసీనుడై రామచరితంలోని ఘట్టాలను, దృశ్యాలను తన మనోనేత్రంతో చూడగలిగాడు. ఆ వెంటనే రామాయణ రచనకు అంకురార్పణ జరిగింది. ఆయనకు సంబంధించిన ప్రధానమైన పండుగ శ్రీరామనవమి. చైత్రశుద్ధ నవమినాడు పునర్వసు నక్షత్రంలో కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం పన్నెండు గంటలకు అభిజిత్ ముహూర్తంలో శ్రీరామచంద్రుడు జన్మించాడు. అందుకే ఈ పుణ్యదినాన్ని తరతరాలుగా శ్రీరామనవమి పండుగగా అందరూ నిర్వహించు కుంటున్నారు. అలాగే శ్రీరాముడి కళ్యాణం, రాముడు రావణుడిని జయించి అయోధ్యకు తిరిగి వచ్చింది కూడా నవమి నాడేనని పెద్దలు చెబుతారు. అందుకే నవమికి ప్రాధాన్యం ఏర్పడింది. విశ్వామిత్రుడితో అరణ్యానికి వెళ్లిన రాముడు స్వయంవరంలో శివధనస్సును విరిచి సీతను పరిణయమాడాడు. శ్రీరాముడి వివాహం ఆహ్వానాన్ని తెలుసుకున్న

దధరథుడు మిథిలకు ప్రయాణమయ్యాడు. చతురంగ బల సమేతుడై వశిష్ఠ వామ దేవ తదితర మహర్షులను వెంటపెట్టుకుని మిథిలానగరానికి చేరాడు. దశరథ మహారాజు ఆగమన వార్తను తెలుసుకుని జనక మహారాజు తన పురోహితుడైన శతానందుడిని వెంటపెట్టుకుని ఎదురు వెళ్లి సాదరంగా స్వాగతం పలికి ఆహ్వానించాడు. తన కుమార్తెను శ్రీరామచంద్రుడికి భార్యగా స్వీకరించమని అభ్యర్థించాడు. దశరథ మహారాజు ఎంతో సంతోషంతో తన సమ్మతిని చెప్పడంతో జనకుడి ఆనందానికి అవధులు లేవు. వెంటనే తన తమ్ముడైన కుశధ్వజుడిని పిలిపించి కల్యాణానికి కావాల్సిన ఏర్పాట్లన్నీ త్వరితగతిన చేశాడు. దశరథ మహారాజు పురోహితుడైన వశిష్ఠ మహర్షి విశ్వామిత్రుడు అంగీకారాన్ని తీసుకుని దశరథ మహారాజు వంశ వృక్షాన్ని వివరించి చెప్పాడు. దశరథుడి వంశంలో బ్రహ్మ, మరీచీ, కశ్యపుడు, సూర్యుడు, మనువు, ఇక్ష్వాకుడు, దిలీపుడు, రఘువు లాంటి ఉత్తములు జన్మించారని, కనుక దశరథుడి వంశవృక్షం మహోన్నత మైందని వశిష్టుడు వివరించాడు. ఈ సందర్భంలో జనక మహారాజు వధువు పక్షం వారు వివాహ సమయంలో ఎంత వినమ్రంగా ఉంటారనటానికి చక్కని ఉదాహరణగా ప్రవర్తించాడు. తన వంశవృక్షాన్ని తానే స్వయంగా వివరించి చెప్పటంలో ఈ వినమ్రత కనుపిస్తుంది. తన వంశంలో నిమిచక్రవర్తి, మిధిచక్రవర్తి, జనకుడు, ఉదావసుడు, నంది వర్ధనుడు, హ్రస్వరోముడు, జనకుడు ఇలా వివరించారు. ఇలా తనవంశ వృక్షాన్ని స్వయంగా దశరథ మహారాజుకు వివరించాడు జనకుడు. ఈ విధంగా పరస్పరం వంశ వృక్షాల వివరణ అయిన తరువాత కల్యాణానికి అంతా సిద్ధమయ్యారు. శ్రీరామ చంద్రప్రభువుకు సీతమ్మను, లక్ష్మణుడికి ఊర్మిళను భరతుడికి మాండవిని, శత్రుఘ్నుడికి శ్రుతకీర్తినిచ్చి వివాహం ఎంతో వైభవంగా జరిపించారు. ఆ తరవాత సీతాకళ్యాణం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అంతా సీతారాముల లాగా వైభవంగా వివాహ మహోత్సవం జరుపుకోవాలని, అంత నిరాడంబరంగా జీవించాలని కోరుకుంటారు. అందుకే రాముడు, సీత ఆదర్శ పురుషులయ్యారు. నిత్యం వారు మనకు ఆరాధ్యులు అయ్యారు.

(ఆధ్యాత్మిక చింతన)

## రాజు ధర్మ స్వరూపుడైన దేశమే కోసల

### సకల సందలకు నిలయం అయోధ్య

**రా**జు ధర్మ స్వరూపుడే కాకుండా ప్రజలు కూడా ధర్మ స్వరూపులైతే ఎలా ఉంటుందో రామాయణంలో తెలుస్తుంది. అందుకే అయోధ్యానగర ప్రజలు అందరు ఎంతోగొప్పగా చెప్పుకొంటుండేవారు. ఆ నగరం లోపల వివిధ ఆకారాలు గల రాజభవనాలు, మందిరాలు ముచ్చటగా ఉండి నగర శోభను ఇనుమడింప చేస్తుండేవి. అక్కడ నిరంతరం అసంఖ్యాక విద్వాంసులు కనిపిస్తుండే వారు. సమస్త సంపదలకు, అంతులేని సుఖసంతోషాలకు నిలయంగా అయోధ్యా నగరం భాసిల్లుతూ ఉండేది. అంతటి గొప్ప రాజధాని నగరం ఉన్న దేశమే కోసల దేశం. ప్రజలకు ఆయువు, ఆరోగ్యం, భాగ్యాలకు కొదవలేదు, ఒక్కమాటలో చెప్పాలంటే అదొక దివ్యభూమి. ఆ దేశంలో ప్రజలలో భక్తిప్రపత్తులను పెంపొందించేందుకు అధిక సంఖ్యలో చక్కటి దేవాలయాలుండేవి. బాటసారులకు దాహం తీరుస్తూ, వారికి హాయినిచ్చే చలివేంద్రాలు ఎన్నెన్నో ఉండేవి. ఆ దేశంలోని చెరువులు ప్రజల స్నానాది అవసరాలను తీర్చుతూ ప్రకృతిసిద్ధమైన సహజసౌందర్యంతో అలరారుతుండేవి. ధర్మనిర్ణయ సభలతోనూ, సమాజానికి సంబంధించిన ఉత్సవాలతోనూ కోసల దేశం ప్రతిరోజు కళకళలాడుతుండేది. రాముడు కోసల దేశపు ప్రభువు. ఆ దేశానికి రాజధాని అయోధ్య. ఆ దేశం, ఆ ముఖ్యపట్టణం ఆనాడు ఎంత గొప్పగా ఉండేవో రాముడు భరతుడితో మాట్లాడిన సందర్భంలో ప్రకటితమవుతుంది. రామాయణం అయోధ్యకాండలో అయోధ్య, కోసల దేశాల విశేషాలు వివరంగా ఉన్నాయి. రఘువంశంలో ఉన్న పూర్వులు అసహాయశూరులు. అలాంటి ఎందరెందరో రాజులకు శత్రుదుర్భేద్యమైన అయోధ్యా నగరం రాజధానిగా ఉండేది. అంత పటిష్ఠంగా ఉండి శత్రువులెవరు ఆ నగరాన్ని సమీపించే పరిస్థితి లేనందువల్లే ఆ నగరానికి అయోధ్య అనే పేరు సార్థకమైంది. నగరం నాలుగు దిక్కులా దృఢమైన ద్వారాలుండేవి. లోపల ఎప్పుడూ రథ, అశ్వ, గజ బలాలు సంసిద్ధంగా ఉండేవి. వేల సంఖ్యలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు నిరంతరం తమ తమ ధర్మాలను నిర్వర్తిస్తూ ఉండేవారు.

# సకల ధర్మసారం రామాయణం



**రా**మాయణ ప్రారంభంలో వాల్మీకి మహర్షి దగ్గరకు నారద మహర్షి వచ్చినప్పుడు వాల్మీకి నారదుడి ముందు తన మనస్సులోని సందేహాలను ఉంచాడు. సకల సద్గుణ సంపన్నుడు అయిన వారు ఎవరున్నారని ప్రశ్నించారట. అందుకు రాముడి గురించి చెప్పడంతో వాల్మీకి దానిని కావ్యంగా మలిచారు. ఎటువంటి విపత్కర పరిస్థితులలోనూ తొణకనివాడు, లౌకిక అలౌకిక ధర్మాలను బాగా తెలిసినవాడు, శరణాగతవత్సలుడు, ఎలాంటి క్లిష్టపరిస్థితులలోనూ ఆడితప్పనివాడు, నిశ్చలమైన సంకల్పం కలవాడు, సదాచారసంపన్నుడు, సకల ప్రాణులకు హితాన్ని కలిగించేవాడు, సకల శాస్త్ర కుశలుడు, సర్వ కార్యదురంధరుడు, తన దర్శనంతో అందరినీ సంతోషింపచేసేవాడు, ధ్యైర్యశాలి, అరిషడ్వర్గాలను జయించినవాడు, చక్కని రూపలావణ్యాలతో శోభిల్లేవాడు, ఎవరిపైనా అసూయ లేనివాడు, రణరంగంలో కోపిస్తే దేవాసురులను సైతం భయకంపితులను చేసేవాడు అయిన మహాపురుషడు ఎవరైనా ఉన్నారా? అని వాల్మీకి తన మనసులోని సందేహాన్ని నారదుడి ముందుంచాడు. అప్పుడు ఆ నారదుడు అలాంటి ఉత్తమ గుణాలన్నీ ఒక్కరిలోనే ఉండటం చాలా కష్టం. అయినా అలాంటి విశిష్ట గుణాలన్నీ ఉన్న ఉత్తమ పురుషుడొకడు ఉన్నాడు. ఆయనే శ్రీరామచంద్రుడు అని నారదుడు వివరించాడు. ఈ నారద వాల్మీకి సంభాషణలో శ్రీరామచంద్రుడు ఎంతటి ధర్మాత్ముడో, సద్గుణ సంపన్నుడో అవగతమవుతుంది. అలాంటి సద్గుణాలనిధిలాంటి రామచరితాన్ని చదివినవారికి, తెలుసుకొన్నవారికి ఆ గుణాలు అబ్బుతాయన్న ఆలోచనతోనే సకల ధర్మశాస్త్రనిధి అయిన

రామాయణాన్ని, ధర్మాలన్నీ మూర్తీభవించిన శ్రీరామచంద్రుడిని గురించి తెలుసుకోమంటున్నారు మన పెద్దలు. రామాయణ మహాకావ్యంలో రామకథ, సీతాచరిత్రం, రావణ వధ వర్ణితమైనట్లు పైపైకి కనిపిస్తుంది కానీ లోతుగా పరిశీలిస్తే మానవాళికి పనికివచ్చే ఎన్నెన్నో జీవన మార్గదర్శక సూత్రాలు కనిపిస్తాయి. రామాయణంలోని రాముడు,సీతాదేవి లోకాలకు ఆదర్శలే కాదూ ఆరాధ్య దేవతలు కూడా. రామాయణంలో రాముడి ప్రతి కదలికలోనూ ధర్మం, మిత్రధర్మం, భాతృధర్మం, భర్తృధర్మం, శిష్యధర్మం, శత్రుధర్మం ఇలాంటి ధర్మాలన్నీ కనిపిస్తాయి. అందుకే రామాయణాన్ని ధర్మశాస్త్రనిధి అని అంటారు. మానవ జీవితంలో ధర్మార్థకామాలనే మూడు పురుషార్థాలను సాధించటం అవసరం. అయితే ఈ మూడిటికీ ధర్మమే మూలం. ధర్మబద్ధం కాని అర్థం, కామం అనే పురుషార్థాలు రెండూ అనర్థహేతువులవుతాయి. ధర్మానికి విరుద్ధంగా స్వార్థంతో రాజ్యరూపంలో అర్థాన్ని కట్టబెట్టాలని చూసిన కైక లోకనిందుకు గురైంది. అలాగే ధర్మాన్ని విడిచిపెట్టి కామంతో కళ్లు మూసుకుపోయిన రావణుడు అపకీర్తి పాలయ్యాడు. ధర్మబద్ధుడై రాజ్యాన్నే తృణప్రాయంగా విడిచిపెట్టిన శ్రీరాముడు లోకానికంతటికీ ఆరాధ్యుడయ్యాడు. అంతేకాక ధర్మాన్ని రక్షించినవాడిని ధర్మమే రక్షిస్తుందన్న సూక్తిని రుజువుచేశాడు. శ్రీరామచంద్రుడిలో ఇంకా ఎన్నెన్నో ధర్మాలు ఇమిడి ఉన్నాయి. -----

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 6-4-2025


# అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ స్థలాలను కాపాడాలి

## రాజేంద్రనగర్ మండల సీపీఎం పార్టీ కార్యదర్శి జాజాల రుద్రకుమార్

**గండిపేట్(క్రైం మిర్రర్):** అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ స్థలాలను అధికారులు పరిరక్షించి పేదలకు ఉపయోగపడేలా చూడాలని రాజేంద్రనగర్ మండల సీపీఎం పార్టీ కార్యదర్శి జాజాల రుద్రకుమార్ డిమాండ్ చేశారు. శనివారం మైలాదేవ్‌పల్లి డివిజన్ ఎన్‌టిఆర్‌నగర్‌ను ఆనుకోని ఉన్న సర్వే నెంబర్ 115/1లోని ఎస్సీ కార్పొరేషన్ భూమి 2.35 ఎకరాల స్థలాన్ని సీపీఎం నాయకులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ భూమితో పాటు ఇంకా ప్రభుత్వం భూమి చుట్టు పక్కల ప్రాంతాల్లో ఉందన్నారు. భూమికి ఇరువైపులా ప్రభుత్వ అధికారులు బోర్డులు ఏర్పాటు చేశారు. కొన్ని ప్రాంతాల్లో భూభకాసురులు బోర్డులను తొలగించి కబ్జాలు చేసుకుంటున్నారు. ఈ స్థలంలో ఇళ్లు లేని పేదలకు స్థలాలు ఇవ్వడంతో పాటు ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించాలన్నారు. కబ్జాకు గురైన భూమిని కాపాడాలన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ స్థలాలు, చెరువుల స్థాలను కాపాడుతామని




చెబుతున్నారు కానీ కళ్ల ముందు కబ్జాలు చేస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. భూమిని చదును చేసి అమాయక పేద ప్రజలకు తక్కువ రేటుకు ఇస్తున్నామని చెప్పి అమ్మకాలు చేస్తున్నారన్నారు. వెంటనే ఈ భూమిని కాపాడి పేద ప్రజలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, చాంద్‌పాషా, సాయి, శంకర్‌యాదవ్, బాబుయాదవ్, శేఖర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## మణికొండ శివపురి కాలనీలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ శివపురి కాలనీ కూడలి వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అర్జున్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డిలు పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, అధ్యక్షులు సీతారాం ధూళిపాళ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల ధనరాజ్, మహిళా అధ్యక్షురాలు రూపా రెడ్డి, సంగం కిరణ్, పురుషోత్తం, లక్ష్మీనీరాయణ, రవీందర్‌రెడ్డి, యాలాల నరేష్, బుద్దోల్ శ్రీరాములు, అందే లక్ష్మణ్‌రావు, బీరప్ప, రాఘవరెడ్డి, రాజేందర్‌గౌడ్, రామసుబ్బారెడ్డి, కిరణ్, యాలాల, రాజేంద్రప్రసాద్, బానుచందర్, బొడ్డు శ్రీధర్, బాలాజీ, ఇందిరమ్మ, విజయలక్ష్మి, సుమనళిని, శివగంగా తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో బీఆర్ఎస్ గుడ్ మార్నింగ్ మణికొండ



గండిపేట్(క్రైం మిర్రర్): గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట బీఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం లాలమ్మ గార్డెన్స్ పరిసర ప్రాంతాల్లో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆకతాయి పిల్లలు సాయంత్రం కాలనీలో ఇరుకుగా ఉన్న వీధి నెంబర్ 3లో కారు పార్కింగ్ చేస్తున్నారని తద్వారా అత్యవసర పరిస్థితుల్లో రాకపోకలు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఈ విషయమై పోలీసులకు తెలిపిన ప్రయోజనం శూన్యమని తదుపరి ఇరుకుగా ఉన్న వీధి లోపల ఎక్కడ బడితే అక్కడ కారులు పార్కింగ్ చేస్తున్నారన్నారు. హైదరాబాద్ నగరంలోని ఆస్తిపన్ను వసూలు కంటే మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ఇండ్లకు ప్రస్తుతం పెంచిన ఆస్తిపన్ను చాలా రేట్లు ఎక్కువగా ఉందన్నారు. శునకాల బెడద తీవ్రంగా ఎదుర్కొంటున్నారని వాపోయారు. డ్రైనేజీ సమస్య సరిగలేదని, అందుకు కారణంగా తరచు డ్రైనేజీ సమస్య తలెత్తుతుందన్నారు. దానికి తోడు వారానికి ఒక పర్యాయం వీధులను ఉడుస్తున్నారని తెలిపారు. అధికారులు సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అందె లక్ష్మణ్‌రావు, బుద్దోలు బాబు, గోరుకంటి విఠల్, యాలాల కిరణ్, బండమీది మల్లేష్, శ్రీనివాస్‌చారి, రాజేంద్రప్రసాద్, సుమనళిని, రమణమూర్తి, బాలాజీ, రాజు, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించాలి



గండిపేట్(క్రైం మిర్రర్): మహాత్మ జ్యోతిరావు పూలే జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించాలని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు వి.హెచ్.హనుమంతరావు అన్నారు. జయంతోత్సవ కమిటీ అధ్యక్షులు బండారి శంకర్ ఆధ్వర్యంలో శనివారం ఆయనను కలిసి ఉత్సవాల ఆహ్వాన పత్రిక అందజేశారు. అలాగే ఉదయం బాబు జగ్జీవన్‌రామ్ జయంతోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆరాంఘర్ చౌరస్తాతో పాటు బుద్వేల్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణమాచారి, డి.సత్యనారాయణముదిరాజ్, కె.యాదయ్య, అడికే అర్జున్, బంగి శ్రీను, శేఖర్, పి.బబ్లు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర దేవాలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 05(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో శ్రీ రామలింగేశ్వర దేవాలయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం రోజు నుండి ప్రారంభమయ్యాయి. ఉదయం విఘ్నేశ్వర పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వడ్డేపల్లి రాములు,మొగుదాల సత్తయ్య దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ శ్రీరామనవమి సందర్భంగా జరిగే బ్రహ్మోత్సవాలను సీతారామచంద్రుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా స్థానిక చౌరస్తాలో రామాలయం ముందు నిర్వహించబడుతుంది కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు కూడా ఉంటాయని తెలిపారు. సాయంత్రం స్వామివారి రథోత్సవ కార్యక్రమాలు కూడా గ్రామ ప్రజలు మంగళహారతులతో స్వాగతం పలకాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పంతులు పగిడిమర్రి శ్రీనివాస శర్మ, దేవరకొండ హరికృష్ణ, కమిటీ సభ్యులు మందుగుల బాలకృష్ణ, వీరమల్ల ఓంకార్, రాసాల యాదయ్య, బొమ్మ గాని రమేష్, బాకారం నాగ రాజు, పాలకుర్ల సతీష్, పాలకుర్ల యాదయ్య, చిలివేరూ బిక్షం,సుర రాజయ్య, గట్టు జగన్నాథం, పాశం కృష్ణ, గుండమల్ల మల్లేష్, ఎర్రోళ్ల వెంకటయ్య, ఏపూరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు



## ఖానాపూర్‌లో ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి



గండిపేట్(క్రైం మిర్రర్): నార్సింగి మున్సిపాలిటీ ఖానాపూర్‌లో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు పెద్దపులి శంకర్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపులి కిషన్, ఖానాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ రామేశ్వరం నర్సింహ్మా, గ్రామ ఎమ్మార్పీఎస్ ముఖ్య సలహాదారులు లింగంపల్లి దేవదాస్‌లు హాజరై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డప్పు రాకేష్, రామేశ్వరం దేవదాస్, ఉపాధ్యక్షులు డప్పు రవీందర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు హెచ్.భిక్షపతి, సి.గోపాల్, గడ్డం రాజు, కమిటీ సభ్యులు వై.ప్రకాష్., ఆర్.రాజేష్, ఆనంద్, చిరంజీవి, బాలరాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నిస్వార్థ సేవకు ప్రతీక బాబు జగ్జీవన్ రామ్

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మీర్పేట్ చౌరస్తా వద్ద జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. అధ్యక్షులు బిక్షపతి చారి మాట్లాడుతూ భారత దేశానికి తనదైన శైలిలో స్వాతంత్ర్యం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత, కుల రహిత సమాజం కోసం తన జీవితాంతం కృషిచేసిన మహనీయుడని కొనియాడారు.

## బాబు జగ్జీవన్ రామ్ కు నివాళులు అర్పించిన -రహీమ్ షరీఫ్



సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 05(క్రైమ్ మిర్రర్): స్వాతంత్ర్య సమర యోధుడు,సామాజిక సమానత్వం కోసం,అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన రాజకీయ,సామాజిక విప్లవ యోధుడు మాజీ ఉప ప్రధాని డాక్టర్,బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా హైదారాబాద్ లోని ఎల్బీ స్టేడియం ఎదురుగా ఉన్న బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఎండీ రహీం షరీఫ్..

## సీఎం సహాయ నిధి పేదలకు వరం



గండిపేట్(క్రైం మిర్రర్): సీఎం సహాయ నిధి పేదలకు వరంగా మారుతుందని మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కె.రామకృష్ణారెడ్డి అన్నారు. మణికొండ మున్సిపాలిటీ పుప్పాలగూడ గ్రామానికి చెందిన రాజలక్ష్మి గత కొంతకాలంగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడంతో ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి ధరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చేతులమీదుగా మంజూరైన చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుద్దోళుల శ్రీరాములు, నాయకులు వినయ్‌రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో యువత భాగస్వాములు కావాలి: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

గండిపేట్(క్రైం మిర్రర్): సేవా కార్యక్రమాల్లో యువత భాగస్వాములు కావాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సన్‌సిటీలోని గ్లెన్డెల్ అకాడామీలో శనివారం నాయకత్వ దినోత్సవాన్ని, రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ బీజేఎంసీ సభ్యులు తలసేమియా వ్యాధితో భాదపడుతున్న చిన్నారుల గురించి మంత్రికి వివరించారు. అలానే ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, మంత్రి సీతక్క, మంత్రి దామోదర రాజన ర్సింహ్మాలను కలిసి తలసేమియా వ్యాధిని పసి కట్టడానికి గర్భిణి సమయంలో తప్పనిసరిగా సరిగా టెస్టు చేయవలసిన అవసరాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



# లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు






### పాల్గొన్న చిట్యాల మండల విద్యాధికారి సైదానాయక్

చిట్యాల క్రైమ్ మిర్రర్: చిట్యాల పట్టణంలోని న్యూ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ లో 31వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిట్యాల మండల విద్యాధికారి సైదానాయక్ మాట్లాడుతూ విద్యార్థులకి చిన్నప్పటి నుండే ఉన్నత స్థాయికి ఎదేగేలా వారిని సన్నద్ధం చేయాలని తెలిపారు. ర్యాంకుల కోసం కాదు సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడేలా విద్యార్థులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని సూచించారు. సమాజంలో పిల్లలు మానసికంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సరే తట్టుకోవాలి అంటే చిన్నప్పటి నుండే వారిని ఆకోవలో ఆలోచింపచేసేలా చేయాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. అనంతరం కరస్పాండెంట్ కెవి.ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని ఈపాఠశాలలో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు సాధించారని జేఈఈ మెయిన్స్, జేఈఈ అడ్వాన్స్ లలో కూడా లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని గుర్తుచేశారు. చదువు ఒక్కటే కాకుండా సంస్కృతి, సాంప్రదాయాలు క్రీడల విషయంలో కూడా రాణించేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉషా ప్రకాష్, ఉపాధ్యాయులు

అనంతుల వెంకన్న, నర్రా భిక్షంరెడ్డి,షాలిని, శ్రీలక్ష్మి, సబిత,జ్యోతి,సుచరిత, పూర్ణకళ,లలిత,విజయలక్ష్మి, రెజి, సోసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ముందడుగు వేయాలి : రంగా రెడ్డి జిల్లా పద్మ శాలి యువ జన సంఘం అధ్యక్షులు కొంపల్లి జగదీష్ నేత



గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ) : డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ముందడుగు వేయలని, ఆయన సేవలను మనందరం గుర్తుంచుకోవాలని రంగారెడ్డి జిల్లా పద్మ శాలి జిల్లా యువజన సంఘం అధ్యక్షులు కొంపల్లి జగదీష్ నేత పేర్కొన్నారు. శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆరంగర్ సర్కిల్ లో ఆయన విగ్రహానికి పూలమాలాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు, జనం కోసమే తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ పేర్కొన్నారు.

## యువ న్యాయవాది ఎండి ఖయ్యూం కు ఘనంగా సన్మానం




చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలలో కార్యవర్గ సభ్యునిగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన యువ న్యాయవాది ఎండి ఖయ్యూం పాషాను, తోటి న్యాయవాదులు, కాలనీవాసులు, నాయకులు శనివారం ఘనంగా సన్మానించి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా న్యాయవాది ఎండి ఖయ్యూం మాట్లాడుతూ... తన ఎన్నికకు సహకరించిన తోటి న్యాయవాదులకు, తనకు శుభాకాంక్షలు తెలిపి సత్కరించిన ప్రముఖులకు, కాలనీవాసులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తోటి న్యాయవాదులతో కలిసి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, మాజీ కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్, దండ అరుణ్ కుమార్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, ఎండి మహబూబ్, వెల్తురు జంగయ్య, చింతల ప్రభాకర్, కాసుల లక్ష్మయ్య, నలబెలి కిషన్, నోముల బుచ్చిరెడ్డి, గంట శంకర్ రెడ్డి, జగన్, గొపగొని వెంకటేశ్, ఎండి ఖాసీం, నాగరాజు, వినీల్, రాజు, హర్షాద్, రెహాన్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలి

**చదువుతోపాటు క్రీడలలో విద్యార్థులు రాణించాలి**

**క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దృఢత్వానికి దోహత పడతాయి'ఎం ఈ ఓ**




కోదాడ ఏప్రిల్ 05 ( క్రైమ్ మిర్రర్): కోదాడ: విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని నింపినప్పుడే వారిలో మానసిక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వం ఏర్పడుతుందని ఎంఈఓ సలీం షరీఫ్, ఏజీఎం మురళీకృష్ణ అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీ చైతన్య రెసిడెన్షియల్ పాఠశాలలో డాక్టర్ బి ఎస్ రావు మెమోరియల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు పాల్గొని. ముందుగా మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో పాల్గొనడం వలన మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఒత్తిడిని అధిగమించ వచ్చాని దానితోపాటు ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. అలాగే విజయవాడ జోన్ ఏజీఎం మురళీకృష్ణ మాట్లాడుతూ శ్రీ చైతన్య అంటే చదువు,ర్యాంకులు ఒకటే కాదని తమ విద్యార్థులు క్రీడా పోటీలలో రాణించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వినోద్,దండా వెంకటేశ్వర్లు,ప్రిన్సిపాల్ గోపాలస్వామి,పూర్ణ,వీరారెడ్డి,ప్రశాంతి,టీచర్స్,విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళ అభినందనీయం -మంత్రి కోమటిరెడ్డి



నల్లగొండ(క్రైమ్ మిర్రర్): పోలీసులు శాంతి భద్రతలతో పాటు, సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పోలీస్ శాఖను అభినందించారు. జిల్లా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో శనివారం, నల్గొండ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళలో కనీసం 30 వేల బేసిక్ పే నుండి ఉద్యోగాలు ఇవ్వడం సంతోషమన్నారు. పోలీసులు 24 గంటలు పని చేసే ఉద్యోగులుగా ప్రజల భద్రతతో పాటు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో పోలీస్ తరపున ఇంత పెద్ద జాబ్ మేళా నిర్వహించడం జిల్లాలో మొదటిదని అన్నారు. ఈ జాబ్ మేళలో ఉన్నత చదువులు చదివిన వారు కూడా ఉద్యోగాల కోసం వచ్చారన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మరో జాబ్ మేళను త్వరలోనే నల్గొండలో ఏర్పాటు చేస్తామన్నారు. మాదకద్రవ్యాల రహిత జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చిదిద్దడంలో మిషన్ పరివర్తనను అమలు చేయడం, అలాగే ఇతర సామాజిక సేవా కార్యక్రమాలను చేయడం అభినందనీయమన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఇలాంటి సామాజిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ మాట్లాడుతూ, మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారు మొదటిసారి వేతనం తక్కువగా ఉన్నప్పటికీ నిరాశపడవద్దని, అనుభవం కోసం కృషి చేయాలని, తాను కూడా మొదటి సారి 18 వేల రూపాయల ఇంటర్న్‌షిప్ తో బొంబాయిలో పని చేశానని అన్నారు. ఎంత దూరంలో ఉద్యోగం వచ్చినా పనిచేయాలని, భవిష్యత్తులో మంచి అవకాశాలు పొందేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ, పోలీస్ ఆధ్వర్యంలో పరేడ్ మైదానంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు 112 కంపెనీలు వచ్చాయని, సుమారు 2500 ఖాళీలు ఈ జాబ్ మేళాలో భర్తీ చేయనున్నామని, 4000 మంది అభ్యర్థులు ఇప్పటివరకే రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. ఇప్పటివరకు ఎక్కువగా 45 వేల జీతానికి ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు. యువత సంఘవిద్రోహ శక్తులుగా తయారు కాకుండా ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించడం ద్వారా వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో, ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉద్యోగాలు పొందిన వారు మొదటి ఉద్యోగం అని తేలికగా తీసుకోకుండా, కష్టపడి పని చేయాలని, రానివారు నిరాశ పడవద్దని అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రెండు నెలల క్రితం యువతేజం అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని, ప్రతి గ్రామంలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ ను ఏర్పాటు చేశామని చెప్పారు. జాబ్ మేళాలో హాజరైన వారందరికీ ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా భోజన సదుపాయం కల్పించడం పట్ల ఆయన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఏ ఎస్పీ మౌనిక వందన సమర్పణ చేయగా, డీఎస్పీ శివరాంరెడ్డి, జాబ్ కో-ఆర్డినేటర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పేదవాడి ఆత్మ గౌరవం



నల్లగొండ(క్రైమ్ మిర్రర్): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్నబియ్యం పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా, నార్కెట్పల్లి మండలం, ఎల్లారెడ్డిగూడెంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంతో కలిసి సన్నబియ్యం లబ్ధిదారు అయిన మేడి అరుణ ఇంట్లో సన్నబియ్యంతో వండిన భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు అయిందని, అయితే ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు మాత్రమే కాకుండా, ఇవ్వని హామీలను సైతం అమలు చేస్తున్నదని, ఉచిత బస్సు, 500 రూపాయలకే ఎల్పీజీ కనెక్షన్, గృహజ్యోతి, రైతు భరోసా, రైతుభీమా, రుణమాఫీ వంటి పథకాలను అమలు చేస్తున్నామని, త్వరలోనే రాజీవ్ యువశక్తి పథకం కింద నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కింద నాలుగు లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం ఇవ్వనున్నమన్నారు. సన్నబియ్యం పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకమని, అలాంటిది జగ్జీవన్ రామ్ జయంతి రోజున పేద దళిత మహిళ అయిన అరుణ ఇంట్లో భోజనం చేయడం సంతోషంగా ఉందన్నారు.. నిజమైన తెలంగాణ పేదవాడు కలల కన్న తెలంగాణ ఇదేనని ఆయన తెలిపారు. ఇప్పటివరకు దొడ్డు బియ్యం ఇస్తే వాటిని పాలిష్ చేసి తిరిగి రీసైకిలింగ్ చేసి మిల్లర్లు అమ్ముతున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ఉగాది రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా హుజూర్నగర్ నుండి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, 3 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. తాము 21 లక్షల మంది పేర్లను రేషన్ కార్డులలో కొత్తగా చేర్చడం జరిగిందని, మరో 21 లక్షలు చేర్చనున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హాయములో బ్రాహ్మణ వెల్లెంల పథకాన్ని మూలన పెట్టిందని, పదేళ్లలో నత్తనడకన నడిచిన బ్రాహ్మణ వెల్లెముకు 100 కోట్ల రూపాయలను కేటాయించి నీటిని తీసుకురావడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వ హాయాంలో పేదల కళ్ళలో సంతోషం కనబడుతున్నదని అన్నారు. చిన్నతనంలో తాను కూడా కింద కూర్చుని ఇలాగే భోజనం చేశానని, తమ ప్రభుత్వం అన్ని వర్గాలను సమానంగా చూస్తుందని, కులమతాలకు అతీతంగా అందరూ మంచి చదువులు చదువుకోవాలని యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అణగారిన వర్గాల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి మరువలేనిదని చెప్పారు. రాబోయే కాలంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను, ప్రభుత్వం నిర్మించి ఇవ్వనున్నదని, ముందుగా ప్లాట్లు ఉన్నవారికి ఇండ్లు నిర్మించి ఇస్తుందని, ప్లాట్లు లేని వారికి స్థలం ఇచ్చి ఇండ్లు నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. ఆదివారం నిర్వహించనున్న శ్రీరామనవమి సందర్భంగా ఆయన రాష్ట్ర, జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, నార్కెట్ పల్లి తహసిల్దార్, తదితరులు మంత్రి వెంట ఉన్నారు..

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం: ఊడుగు శ్రీనివాస్ గౌడ్




చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: స్వాతంత్ర సమరయోధుడు, కేంద్ర మాజీ మంత్రి, భారతదేశ మొదటి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని ఊడుగు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్ గౌడ్ పాల్గొని తోటి న్యాయవాదులతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఊడుగు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... భారతదేశ స్వతంత్ర సంగ్రామ ఉద్యమంలో ఆయన దేశానికి ఎనలేని సేవలు చేశారని అన్నారు. తనదైన పరిపాలనదక్షతో భారతదేశానికి ఉత్తమమైన పరిపాలన అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, సహాయ కార్యదర్శి జల్లా రమేష్, నూతన అధ్యక్షులు బాల్యం వెంకట చలపతి, లైబ్రరీ సెక్రెటరీ జక్కర్తి శేఖర్, కార్యవర్గ సభ్యులు ఎండి ఖయ్యూం పాషా, న్యాయవాదులు ఇ నాగరాజు, పాల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకోవాలి -మంత్రి కోమటిరెడ్డి



నల్లగొండ(క్రైమ్ మిర్రర్): యువత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా, నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంటరాని వారికి తన జీవితాన్ని అంకితం చేశారని, అందరూ సమానంగా ఉండాలని, అంటరానితనమన్నదే ఉండకూడదని, అంటరానితనం నిర్మూలనకు కృషి చేశారన్నారు. వ్యవసాయ, రక్షణ శాఖ మంత్రిగా, ఉపప్రధానిగా ఎన్నో మార్పులను తీసుకొచ్చారని, ప్రత్యేకించి వ్యవసాయంలో హరిత విప్లవానికి కృషి చేశారన్నారు. దేశంలో ఎగుమతులు ఉచ్చ స్థాయిలో ఉన్నాయంటే దానికి కారణం జగ్జీవన్ రామన్నారు. జగ్జీవన్ రామ్ కూతురు మీరా కుమార్ లోకసభ స్పీకర్ గా తెలంగాణ బిల్లును పాస్ చేయడంలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. నల్గొండ జిల్లాలో అభివృద్ధిలో భాగంగా ఈనెల 7న అడ్వాన్సుడ్ టెక్నాలజీ కేంద్రాన్ని ప్రారంభించనున్నామని, దీని ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం ప్రత్యేకించి దళితులకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేయడం అభినందనీయమని పోలీస్ శాఖను ఆయన అభినందించారు. ప్రతి ఒక్కరూ క్రమ పద్ధతిలో జీవన విధానం మలచుకొని ముందుకు వెళ్లి జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళు లర్పించిన వారమవుతామన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ ను బాగు చేయించేందుకు 25 లక్షల రూపాయలను జిల్లా మినరల్ ఫండ్ నుండి ఇవ్వాలని ఆయన జిల్లా కలెక్టర్ ను కోరారు. అంతేకాక తన ఎమ్మెల్యే నిధుల నుండి మరికొంత మొత్తాన్ని ఇస్తామని హామీ ఇచ్చారు.. రాజీవ్ యువ వికాసం కింద దళితులకు స్వయం ఉపాధి అవకాశాలు ఎన్నో ఉన్నాయని ,వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా, దళిత యువతకు ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలో ఎస్సి స్టడీ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని, అంతేగాక వన్ టౌన్ లో ఉన్న లైబ్రరీ పూర్తిగా శిథిలావస్థలో ఉన్నందున, దాని స్థానంలో మోడల్ లైబ్రరీని కడతామని, ఎస్ఎల్బిసి వద్ద 25 ఎకరాలలో అన్ని వర్గాల వారికి 6 నుండి 12వ తరగతి వరకు చదివేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు.. ఇందుకు ప్రభుత్వం 30 కోట్ల రూపాయలు ఇది వరకే మంజూరు చేసిందని వచ్చే నెలలో టెండర్లు పిలవనున్నామని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఎలాంటి వనరులు లేని బీహార్ లాంటి అత్యంత వెనుకబడిన "ఆరా" ప్రాంతం నుండి వచ్చిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంచలంచలుగా ఎదుగుతూ, భారత ఉప ప్రధానిగా అయ్యారని, వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని, ప్రతి ఒక్కరూ వారి వ్యూహాన్ని నేర్చుకోవాలన్నారు. గంగా పరివాహక ప్రాంతంలో గ్రీన్ రెవల్యూషన్ తీసుకురావడంలో, ఆ ప్రాంతాన్ని వీట్ బౌల్ గా ఎలా చేయాలో అన్న విషయమై ఆయన చేసిన అధ్యయనం గొప్పదన్నారు. ఆయన సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు బాగా చదువుకోవాలని కోరారు. వ్యవసాయ శాఖ మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా తన స్పష్టమైన మార్పు చూయించారన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘ సంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడని, ప్రతి ఫోర్టు పోలియోలో తనదైన ముద్రను వేశారన్నారు. దళిత వర్గాల్లో ఆయన చేసిన కృషి మరువలేనిదని, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా వారు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అంతకుముందు మర్రిగూడ చౌరస్తాలో ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, చక్రాల రామరాజు, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, దున్న యాదగిరి, బుర్ర సుధాకర్ తదితర దళిత నాయకులు మాట్లాడారు. అంతకుముందు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు బాబు జగ్జీవన్ జయంతి సందర్భంగా కళా ప్రదర్శన ఇచ్చారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధిస్తాం: గోశిక కరుణాకర్

చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయాలను సాధిస్తామని, అమరజీవి జగ్జీవన్ రామ్ అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అన్నారు. శనివారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవనంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోశిక కరుణాకర్ మాట్లాడుతూ... జగ్జీవన్ రామ్ ఆశయాల సాధన కోసం పనిచేస్తామని అన్నారు. జగ్జీవన్ రామ్ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన అనేక పోరాటాల్లో పాల్గొన్నారని గుర్తు చేశారు. అంటరానితనాన్ని నిర్మూలించడానికి దళితుల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. దేశంలోనే చాలా సంవత్సరాలు ఎంపీగా, మంత్రిగా, ఉప ప్రధానిగా పని చేసి చరిత్ర సృష్టించి అట్టడుగు వర్గాల ఆశాజ్యోతిగా వెలిగారని అన్నారు. ఆయన నడిచిన బాటను అనుసరించి ఆయన ఆదర్శాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధించడానికి కడవరకు పోరాడుతామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ, బోదాసు నరేష్, నాయకులు చీర్క సంజీవరెడ్డి, కందాల రవీందర్ రెడ్డి, బోయ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.





# ఉచిత పాలిటెక్నిక్, TSRJC ఎంట్రెన్స్ శిక్షణ కేంద్రం ప్రారంభం

కోదడ ఏప్రిల్ 05 ( క్రైమ్ మిర్రర్): పట్టణంలోని స్థానిక మండల సహకార కళాశాలలో అంబేద్కర్ ఆశయ సాధన కోదాడ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత పాలిటెక్నికల్ టి ఎస్ ఆర్ జె సి ఎంట్రెన్స్ శిక్షణ కేంద్రాన్ని శనివారం అస్క్ అధ్యక్షురాలు బల్గూరి స్నేహ దుర్గయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిలుకూరు మండల విద్యాశాఖ అధికారి:మాగి. గురవయ్య పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రాన్ని స్థాపించి గత 14 సంవత్సరాలుగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 10వ తరగతి పూర్తి చేసుకున్న అన్ని వర్గాల విద్యార్థులకు నిరంతరంగా ఉచిత శిక్షణను అందిచటం అభినందనీయమని తెలిపారు. అదేవిధంగా విద్యార్థిని ,విద్యార్థులు ఈ శిక్షణను ఉపయోగించుకొని మంచి ర్యాంకులు తెచ్చుకొని మంచి మంచి కళాశాలల్లో సీట్లు సాధించాలని కోరారు. అలాగే అస్క్ అధ్యక్షురాలు బలుగూరి. స్నేహ దుర్గయ్య మాట్లాడుతూ , గత సంవత్సరం అస్క్ కోచింగ్ సెంటర్లో శిక్షణ పొందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో 24వ ర్యాంకును సాధించడం జరిగిందని అదేవిధంగా 1000 లోపు ఎక్కువ ర్యాంకులు సాధించడం జరిగిందని తెలియజేశారఈ శిక్షణా కేంద్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా బోధించడంతోపాటు ప్రైవేటు ఉపాధ్యాయులను కూడా నియమించి ఉచితంగా శిక్షణ అందిస్తున్నామని దీనితో పాటుగా స్టడీ మెటీరియల్ అందజేస్తున్నామని విద్యార్థులకు రోజువారి టెస్టులు నిర్వహించి విద్యార్థులు ఆబ్జెక్టివ్ టైప్ బిట్స్ ను తక్కువ సమయంలో సమాధానం చేయగలిగే విధంగా తర్ఫీదు ఇస్తున్నామని తెలిపారు. అనంతరం భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు

**అస్క్ ప్రధాన కార్యదర్శి :** మాతంగి ప్రభాకర్ రావు గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బలుగూరి దుర్గయ్య ,,ఆడెపు వెంకటేశ్వర్లు ,కుడుముల స్వామి దాసు ,జ్యోతి అడ్వకేట్,కోర్స్ డైరెక్టర్ యలమర్తి శౌరి , కోర్స్ కోఆర్డినేటర్ గంధం బుచ్చారావు ,నందిపాటి సైదులు, అమరబోయిన. వెంకటరత్నం , ఇరుగు .కిరణ్ కుమార్, గంధం రంగారావు, చెరుకుపల్లి కిరణ్ , గణిత ఉపాధ్యాయులు కన్నయ్య , ఫిజిక్స్ ఉపాధ్యాయులు షరీఫ్, కోర్స్ ఇన్స్ పెక్టర్ మిసాల రవి, మరియు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధిద్దాం



**కోదాడ ఏప్రిల్ 05 ( క్రైమ్ మిర్రర్): కోదాడ:** స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కకర్త, భారతదేశ మొట్టమొదటి కేంద్ర కార్మిక శాఖ మంత్రి, గాందేయవాది, భారతదేశ మాజీ ఉప ప్రధాని "బాబు జగ్జీవన్ రాం" జయంతి వేడుకలను మున్సిపల్ పరిధిలోని తమ్మర బండపాలెం స్థానిక నాలుగో వార్డ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పలువురు సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ సభ్యులు బచ్చలకూరి ప్రతిభ, గొర్రె నరేష్ మాట్లాడారు ఆనాడు స్వాతంత్రం కోసం పోరాడుతూ, సాంఘిక సమానత్వం కోసం పిడికిలి బిగించి, బడుగు బలహీన వర్గాలు విద్యావంతులు కావాలని ఆశించిన వ్యక్తి జగ్జీవన్ రామ్ అని తెలిపారు. హరిత విప్లవాన్ని విజయ పథంలో నడిపించిన మహోన్నతుడు అని, భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా తనదైన శైలిలో సేవలందించారని. కేంద్ర కార్మిక మంత్రిగా, రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా, కమ్యూనికేషన్ మంత్రిగా,రవాణా మంత్రిగా, రైల్వే శాఖ మంత్రిగా, కేంద్ర ఆహార శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా, ఉత్తమ పార్లమెంటేరియన్ గా వివిధ హోదాలలో పనిచేసి భారతదేశ ప్రతిష్టను పెంచారని తెలిపారు. దేశంలో సుదీర్ఘకాలం కేంద్ర మంత్రిగా చేసిన ఘనత ఆయనదేనని తెలిపారు. జగజ్జీవన్ రావ్ ఆశయాలను సాధించిన నాడి ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళులని తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూరి జార్జి, మాతంగి సుందర్ రావు, సిద్దెల శ్రీనివాస్, చిన్నం జాను బాబు, బచ్చలకూరి చైతన్య, గొర్రె పుష్పమ్మ, బచ్చలకూరి కల్పన, పెద్ద పంగు లక్ష్మీనారాయణ, గొర్రె నరేష్, సిద్దుల అమరేందర్, గౌతమ్, సేవిత, పెద్దపంగు గోపి, అళ్ళూరి చరణ్, మగినం కర్ణయ్య, సుజాత, వంగూరి మరియమ్మ,వంగూరి ప్రశాంత్, సిద్దెల మధు, కొంగల కిషోర్, మాదాసు నారాయణ చిన్నం చిన్న సైదులు, వంగూరి కార్తీక్. ప్రేమ్, పండు పెద్దపుంగు బాబు తదితరులు పాల్గొన్నారు



# డీకే అరుణమ్మని కలిసి కృతజ్ఞతలు తెలిపిన తెలంగాణ బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ) :** వక్ఫ్ అమెండ్మెంట్ బిల్లు లోక్‌సభ మరియు రాజ్యసభలో విజయవంతంగా పాస్ అయిన సందర్భంగా, జాయింట్ పార్లమెంటరీ కమిటీలో సభ్యురాలిగా ఉన్న బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ని బీజేపీనాయకుడు బొక్క బాల్ రెడ్డి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా బొక్క బాల్ రెడ్డి మాట్లాడుతూ, ఒక పక్క పార్లమెంట్‌లో మహబూబ్ నగర్ సెగ్మెంట్ అభివృద్ధికి కృషి చేస్తూ, మరోపక్క దేశమంతా పర్యటించి వక్ఫ్ బిల్లు కమిటీలో కీలకపాత్ర వహించి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా నమ్మకాన్ని నిలబెట్టిన నాయకురాలు అరుణమ్మ అని కొనియాడారు. అరుణ మాట్లాడుతూ, బీజేపీ కార్యకర్తల గౌరవాన్ని ఎల్లప్పుడూ నిలబెడతానని, ప్రధానమంత్రి, హోం మంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షులు నడ్డా తనపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ నిలబెట్టే విధంగా తన పనితీరు ఉంటుందని తెలపడం తమకెంతో ఆనందం కలిగించిందని బాల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంత్ రెడ్డి, రవి కుమార్, జయదీప్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి ధ్వజారోహణం



దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి

చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చిన్న కొండూరు రోడ్డులో ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో స్వామివారి కళ్యాణోత్సవంలో విఘ్నాలు చోటుచేసుకోకుండా, ఆలయానికి రక్షణగా ఉండేందుకు శ్రీ మహావిష్ణువుకు ప్రీతిపాత్రుడైన గరుత్మంతుడి పటాన్ని గరుడాధివాసం నుంచి తీసుకొని వచ్చి పూజలు చేశారు. అనంతరం ధ్వజారోహణం చేశారు. శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవంలో భాగంగా దేవాలయంలో మూలవిరాట్లకు పంచామృత అభిషేకములు, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, నవగ్రహ మండపారాధన కార్యక్రమం వేద పండితులచే శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి మాట్లాడుతూ... శ్రీరామనవమి సందర్భంగా చౌటుప్పల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో జరిగే శ్రీ సీతారాముల కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై సీతారాముల కల్యాణం తిలకించాలని కోరారు. సుమారు పదివేల మందికి భోజన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని భక్తులకు దాతల సహకారంతో మంచినీరు మజ్జిగ ఇవ్వడానికి ఏర్పాట్లు చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్యా దంపతులు, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెల రవి గౌడ్, తూర్పాటి నరసింహ, సుర్వి నర్సింహా గౌడ్, మోగుదాల రమేష్ గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, మంచికంటి భాస్కర్ గుప్తా, దాచేపల్లి ప్రకాష్ గుప్తా, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, బొడిగె బాలకృష్ణ గౌడ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు సామిడి రాఘవ రెడ్డి, ఊడుగు మల్లేష్ గౌడ్, కామిశెట్టి శైలజ భాస్కర్, సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, బాల్యం వెంకటాచలపతి, తాడూరి పరమేష్, మునుకుంట్ల జంగయ్య గౌడ్, పాశం రామాంజనేయులు, బొబ్బిళ్ళ రాజేందర్, బొబ్బిళ్ళ కాళేశ్వర్, దాడి సురేందర్ రెడ్డి, నల్ల పర్వతాలు యాదవ్, వనం ధనుంజయ, బడుగు శ్రీరాములు, బడుగు బాలరాజు, గోశిక బాల నరసింహ, గోశిక రవి, గోశిక నరసింహ, వేద పండితులు పెద్ది సుధాకర్ శర్మ, పెద్ది కిషోర్ శర్మ, రోహిత్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
8 ఆదివారం 6-4-2025



# పొలిటికల్ కింగ్ మేకర్ 'జగ్జీవన్ రామ్

**చేవెళ్ల(క్రైమ్ మిర్రర్):** దేశ రాజకీయాలల్లో పొలిటికల్ కింగ్ మేకర్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని పలువురు కీతాబిచ్చారు.మొయినాబాద్ మండల పరిధిలోని చిన్నమంగళారం గ్రామంలో అబేడ్కర్ సంఘం ఆద్వర్యంలో భారత తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబూ జాగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కొరకు అలుపెరుగని పోరాటం చేసిన పోరాట యోధుడు,స్వాత్యంత్ర సమర యోధుడు జగ్జీవన్ రామ్ అని కొనియాడి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ బట్టు మల్లేష్, గ్రామ పెద్దలు బ్యాగరి రాములు,బొర్ర శంకర్,నాగులపల్లి రాములు,గడ్డమీది విష్ణు గౌడ్, పులగూర్ల గోపాల్ రెడ్డి,ముటుపూరి వెంకటేష్, తలారి రాజు,గన్నెపాగ నర్సింగ్ రావు,ఆవిషిపేట్ అంజనేయులు గౌడ్, బొర్ర రాజు,నడిమింటి రత్నం,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు చేగూరి రాజు,ఉపాధ్యక్షులు గన్నెపాగ ప్రసాద్,ట్రెజరర్ తలారి శ్రీనివాస్,సంయుక్త కార్యదర్శి గన్నెపాగ శేఖర్,గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేద వాడికి కార్పొరేట్ పరిధి వైద్యం- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..



**నల్లగొండ(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రుల మాదిరిగానే ఉచిత వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తున్నదని, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 23.75 కోట్ల రూపాయలతో నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్ ను ప్రారంభించారు. రానున్న సంవత్సర కాలంలో అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులలో లివర్, కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే 22 కోట్ల ఎల్ఓసిలు ఇవ్వడం జరిగిందని, ఉదయం ఎల్ఓసికి దరఖాస్తు చేసుకుంటే సాయంత్రంలోగా ఎల్ఓసి ఇస్తున్నామన్నారు. హైదరాబాద్, వరంగల్ తర్వాత అతిపెద్ద పట్టణాలలో నల్గొండ ఒకటని, నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సౌకర్యాలు కల్పించడం జరిగిందని, గాంధీ, నీలోఫర్ తర్వాత ఎక్కువ ప్రసవాలు ఇక్కడే జరుగుతున్నాయని అన్నారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి, నార్కట్పల్లి-అద్దంకి జాతీయ రహదారి ఉండడం క్రిటికల్ కేర్ యూనిట్ అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.. కేవలం సంవత్సర కాలంలో క్రిటికల్ కేర్ యూనిట్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుబంధంగా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ఉన్నందున వసతులు కల్పించేందుకు అవకాశం ఉందని, మరో మూడు కోర్సులు మెడికల్ కళాశాలకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల క్రిటికల్ కేర్ యూనిట్లో అవసరమైన లిఫ్టు, వెంటిలేటర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. పేద ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి కార్పొరేట్ వైద్యం పొందలేరు కాబట్టే రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచిందని, అంబులెన్స్ సౌకర్యంతో పాటు, అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఆయన వెల్లడించారు. దేవరకొండ లాంటి మారుమూల గిరిజన ప్రాంతాలలో సైతం ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రులలో అందించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ ఆసుపత్రి సూపరింటెండెంట్ అరుణకుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఆస్పత్రి వైద్యులు, ఇతర అధికారులు, టిఎస్ఎంఐ డిసిఈఈ జైపాల్ రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా 50 పడకలతో అదునాతన సౌకర్యాలతో నిర్మించిన ఈ క్రిటికల్ కేర్ యూనిట్లో డయాలసిస్ యంత్రాలు, క్రిటికల్ కేర్ యంత్రాలు, అడ్వాన్స్ మానిటరింగ్ యంత్రాలు, పేషెంట్ మానిటర్లు, 24/7 కేర్ యంత్రాలు ఉన్నాయి..



# ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**ఐ ఎన్ టి యు సి చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్**

చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఐ ఎన్ టి యు సి చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు, ముత్యాల గణేష్ కుమార్, ఐ ఎన్ టి యు సి చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాంద్ పాషా ఆధ్వర్యంలో చౌటుప్పల్ రాజీవ్ స్మారక భవనంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రావు చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి బోయ రామ చందర్, యాదాద్రి భువనగిరి ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చిరు వ్యాపారుల సంఘం సలహాదారులు అలిసేరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ను అంబేద్కర్ గ్రామస్కరణకు ఆహ్వానించిన నాయకులు

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కులక్చర్ల మండలం పుట్టపహడ్ గ్రామంలోని ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు రావాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ ను కుల్కచర్ల మండలం దళిత సంఘాల నాయకులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి విగ్రహావిష్కరణకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ కుల్కచర్ల పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, బ్లాక్ బి అధ్యక్షులు దళిత యువశక్తి యువజన సంఘం కుల్కచర్ల మండల అధ్యక్షులు కర్రే భరత్ కుమార్, ఇదిరా క్రాంతి పుడూరు మండల ఏపిఎం గుండుమల్ల బందయ్య, దళిత యువ శక్తి యువజన సంఘం మండల సలహాదారు ఉపాధ్యాయులు శివుని పెంటయ్య, పుట్టపాడు గ్రామ అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు రాములు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పాయిపల్లి గ్రామంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషిచేసిన వ్యక్తి సంఘసంస్కర్త స్వతంత్ర సమరయోధుడు భారత మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఇప్పాయిపల్లిలోని అంబేద్కర్ యువజన సంఘం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా వారికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఎ.రాములు కే నర్సింహులు, బి బాలిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు గుండుమల్ల ఆనంద్ కుమార్, మాలే రఘు, మాజీ ఉపసర్పంచ్ జంగం మల్లయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎండి ఆయుబ్,ఫీల్డ్ అసిస్టెంట్ కురుంపల్లి నర్సింలు,ఐకెపి సీసీ ఎర్రం బాలకిష్టయ్య, మాజీ స్కూల్ చైర్మన్ జంగం యాదయ్య గౌడ్ ఉపాధ్యాయులు చాకలి కృష్ణయ్య, వాడెలా బాలకృష్ణ,గ్రామ పెద్దలు పసుల మల్లయ్య జంగ మల్లయ్య గాది రాములు వడ్డే వెంకటయ్య %దీదీ%6 న్యూస్ రిపోర్టర్ మందుల శంకర్, ఆర్టీవో పోలీస్ కానిస్టేబుల్ షాబాద్ బాలకృష్ణ, యువ నాయకులు పసుల మధు, అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు జానయ్య, పోటీ చంద్రయ్య,ఎర్రం బాలకృష్ణ, పోటి నరసింహులు, ఎర్రం మల్లేష్, మాల బాలకృష్ణ, ఎర్ర మల్లేష్, పోతగళ్ల మల్లేష్ ఎర్రం యాదయ్య ఎర్రం నవీన్, ఎర్రం ఆనంద్, గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు ఎల్లయ్య హన్మయ్య రత్నమ్మ ఆశమ్మ యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** బాబు జగ్జీవన్ రామ్ ఆశ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి సూచించారు. బాబురావు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం పరిగి పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ భారత మాజీ ఉప ప్రదాని శ్రీ బాబు జగ్జీవన్ రామ్ ఆశ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని,బాబు జగ్జీవన్ రామ్ గారు మహోన్నత వ్యక్తిత్వం కలిగినవారని బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తన జీవితాన్ని అర్పించిన మహానుభావులని గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, పరిపాలన నిపుణుడు అయిన ఆయన, జాతీయ నాయకుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా పనిచేస్తూ అణగారిన తరగతుల అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాము

**పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని పరిగి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సూచించారు వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో శివాని వెంకట్ తల్లి శివాణి బిచ్చమ్మ శనివారం ఉదయం 5 గంటలకు అకాల మరణం చెందింది. ఈ విషయం తెలుసుకున్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి వారు అందుబాటులో లేకున్నా స్థానిక బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శేరి రాంరెడ్డి గారితో వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జెట్టిగాళ్ల వెంకట్, మండల సంఘం కోశాధికారి శివాని చుక్కయ్య,స్థానిక యువజన సంఘం అధ్యక్షులు కర్రే నర్సింలు, యువజన సంఘం సభ్యులు ఎల్లయ్య,పెద్ద నరసింహులు, శివానీ వెంకట్ ఇదిగల మల్లేష్ కర్రే విష్ణు పోతగళ్ళ వెంకట్ బైండ్ల భీమన్న తదితరులు పాల్గొనడం జరిగింది.



# బహుజన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్

**భాజపా ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు**



చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: బహుజన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్ అని, ఆయన జీవితం అందరికి ఆదర్శనీయమని చౌటుప్పల మున్సిపాలిటీ 26, 27వ బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్, ఇటికాల దామోదర్ రెడ్డి అన్నారు. భాజపా ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమర యోధుడు, దళితుల సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేసిన మహనీయుడు జగ్జీవన్ రామ్ అన్నారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలోను స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారతదేశ నిర్మాణంలోను స్ఫూర్తివంతమైన సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి దాసోజు భిక్షమాచారి, లింగోజిగూడెం మాజీ ఉపసర్పంచ్ పిల్ల బుచ్చయ్య, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కడారి ఐలయ్య, కిసాన్ మోర్చా మాజీ పట్టణ అధ్యక్షులు బండారు మహేందర్ రెడ్డి, మాన్ కి బాత్ కన్వీనర్ గుండపల్లి వెంకట్ రెడ్డి, ఎర్ర నరసింహ , పర్నే శేఖర్ రెడ్డి, తండు కుమార్ గౌడ్, బాతరాజు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర సమరయోధుడు" బాబు జాగ్జీవన్ రామ్

**చౌడపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పరిగి అశోక్**



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం కేంద్రంలో శనివారం బడుగు బలహీన వర్గాల నాయకుడు స్వతంత్ర సమరయోధుడు రాజనీతిజ్ఞులు మహానేత బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని అంబేద్కర్ చౌడపూర్ మండల్ అధ్యక్షులు పరిగి అశోక్ అంబేద్కర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి. అశోక్ కుమార్, మాజీ జెడ్పిటిసి. నాగరాజు యాదవ్, మాల మహానాడు అధ్యక్షులు బి.వెంకటేష్,బిజెపి పార్టీ అధ్యక్షు బి.శ్రీను, మాజీ పి ఆర్ టి యు అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ బిజెపి పార్టీ అధ్యక్షులు బందయ్య, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం, చౌడపూర్ మండల అంబేద్కర్ సంఘాల ప్రధాన కార్యదర్శి కోస్గి. కుమార్, రాములు మండల సలహాదారులు,చౌడపూర్ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు భరత్, అంబేద్కర్ కమిటీ సభ్యులు నవీన్, వెంకటేష్, శ్రీను, నరేష్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాము, కావలి. గోపాల్,శరత్, మల్కయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణి తో పేదవారి కళ్ళలో ఆనందం కనిపిస్తుంది...!

## ప్రతి పేదవారి కోరిక తీర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం...!.. కాంగ్రెస్ పార్లమెంటరీ యువ నేత కే. పురుషోత్తం రెడ్డి





క్రైమ్ మిర్రర్:కొందుర్గు:- సన్న బియ్యం పంపిణి తో పేదవారి కళ్ళలో ఆనందం కనిపిస్తుంది అని ఒకప్పుడు నిరుపేదలు పండగ వస్తే తప్ప సన్న బియ్యం చూసేవారు కాదని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఇకపై ప్రతిరోజు పేదలు సన్నబియ్యంతో పండగే చేసుకోవచ్చని కాంగ్రెస్ పార్లమెంటరీ యువ నేత కోవూరి పురుషోత్తం రెడ్డి అన్నారు. శని వారం రోజు కొందుర్గు మండలంలోని రేగడి చిల్కమర్రి, ఉత్తరాస్ పల్లి, భైరంపల్లి గ్రామాల్లో ప్రభుత్వ రేషన్ షాపులో పేదలకు సన్నబియ్యం కార్యక్రమాన్ని గ్రామ నాయకులతో కలిసి పురుషోత్తం రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంపన్నులకు ఏ మాత్రం తక్కువ కాకుండా సమానంగా పేదలకు సన్న బియ్యం పంపిణీ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం మే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం అన్నారు అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితర కేబినెట్ మంత్రులకు పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. చెప్పిన మాట ప్రకారం ఎంతో చిత్తశుద్ధితో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. దశలవారీగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎక్స్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అంజి రెడ్డి,ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ శ్రీనివాస్, బోడమల్లేష్, కుమార్, మల్లేష్ రామరాజు, మనేశ్వర్, రెహ్మాన్, హమీద్, ధోని,ప్రసాద్,సుదర్శన్ రెడ్డి రవీందర్ రెడ్డి, రవిఎడ్ల, బల్రెడ్డి,బాలరాజు,రమేష్,శ్రీనువాస్ రెడ్డి,జంగయ్య,రేషన్ డీలర్ లు హరీశ్వర్ రెడ్డి,సిద్ధు,రత్నయ్య నాయకులు రాజేశ్వర్, ఆదిల్, బాలరాజు, శ్రీరామ్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్ కు నగర బహిష్కరణ



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బాలాపూర్ మండల పరిధిలోని జల్పెల్లి కి చెందిన రౌడీ షీటర్ దాసరి సురేందర్ అనే వ్యక్తిని నగర బహిష్కరణ విధిస్తూ రాచకొండ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలానికి చెందిన దాసరి సురేందర్ అలియాస్ సూరి, అలియాస్ మోహిన్, అలియాస్ మునీర్ వయస్సు 34 ఇతను బాలాపూర్ మండల పరిధిలోని జల్పెల్లిలో నివాసం ఉంటూ పలు నేరాలకు పాల్పడినట్లు ఇతనిపై 40 కి పైగా దొంగతనం హత్యలు మరియు గొడవకు సంబంధించిన కేసులు ఉన్నాయని ఇతని వలన నగర పరిధిలో ప్రజాశాంతికి ఎటువంటి భంగం కలగకుండా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాచకొండ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆరు నెలలపాటు నగర బహిష్కరణ విధించడం జరిగింది.

# మాడ్గుల మండల బిజెపిలో గందరగోళం

మాడ్గుల ఏప్రిల్ 05 ( క్రైమ్ మిర్రర్ ):మాడ్గుల మండలంలో బిజెపికి ప్రజల ఆదరణ అంతంత మాత్రమే ఉండగా ఉన్న కొందరి నాయకులలో ఎవరికి వారె యమునా తీరు అనే చందంగా మాడ్గుల మండలంలో బిజెపి నాయకుల తీరు.ఇటీవల మాడ్గుల మండలంలోని పలు గ్రామాలలో కొలుకుల పల్లి గ్రామానికి చెందిన జిల్లా బిజెపి నాయకుడు మాడ్గుల జడ్పిటిసిగా గత 10 సంవత్సరాల క్రితం పోటీ చేసి నామ మాత్ర ఓట్లు తెచ్చుకున్న కాసుల వెంకటేష్ ఈ ఉగాది పండుగ,శ్రీరామనవమి శుభాకాంక్షల పేరుతో మండలంలోని అన్ని గ్రామాలలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయగా అందులో కేవలం రాష్ట్ర,జిల్లా నాయకులకు సంబంధించిన ఫోటోలు పెట్టి మాడ్గుల మండలానికి చెందిన బిజెపి నాయకుడు జిల్లా స్థాయిలో ఉన్న వారి ఫోటోలు పెట్టకపోవడంతో పాటు మండల స్థాయిలో ఉన్న వారి ఫోటోలు పెట్టకపోవడం పై బిజెపి శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.కాసుల వెంకటేష్ తీరుపై ఏకంగా రాష్ట్ర బిజెపి నాయకులు కల్వకుర్తికి అండగా ఉన్న ఆచారి దృష్టికి మండల,జిల్లా బిజెపి బాధ్యతలు నిర్వహిస్తున్న తీరును తీసుకువెళ్ళి ఒంటెద్దు పోకడలపై వెళ్తున్న వెంకటేష్ పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న తరుణంలో ఏమి చేయలేని నిస్సాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం.గతంలో పోటీ చేసినప్పుడు జడ్పీటీసీగా మాడ్గుల మండలం లో 3000 ఓట్లు తెచ్చుకొని కాసుల వెంకటేష్ తనకు తానుగా ఏదో పెద్ద లీడర్ గా చలామణి అవడానికి ఫ్లెక్సీలను పెట్టి మండల బిజెపి నాయకులను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నందున మండలంలో ఉన్న బిజెపి నాయకుల పరువును కాపాడేందుకు పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న ఆచారి చొరవ చూపి అందరూ ఒకే మార్గంలో నడిచేలా దిశా నిర్దేశం చేయాలని లేకపోతే ఎవరి దారి వారు చూసుకుంటామని హెచ్చరికలు జారీ చేస్తుండడంతో మాడ్గుల మండలంలో బిజెపి పరిస్థితి కుడితిలో పడ్డ ఎలక చందంగా తయారైందని పలువురు చర్చించుకోవడం కోసమెరుపు.



# బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మల్లాపూర్ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన నివాళి కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. అనంతరం బడంగ్ పేట్ చౌరస్తాలో ఎస్సీ సెల్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నివాళి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ కాంగ్రెస్ పార్టీకి మన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. రాజకీయ నేతగా, స్వాతంత్య్ర సమరయోధునిగా ఆయన సేవలు మరువలేనివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, బాలాపూర్ సీఐ సుధాకర్, నాయకులు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బొర్రా జగన్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఎర్ర జైహింద్, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, బలింగని జంగయ్య, క్యారగరి శ్రీధర్, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, అమృత నాయుడు, పుట్టగల్ల జగన్, పెద్దబావి బాబు, టేకుల సుధాకర్ రెడ్డి, గిరి ముదిరాజ్, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంకు క్రెడిట్ కార్డుపై ఎమ్మెల్యే ఫొటో తొ జన్మదిన శుభాకాంక్షలు

## వినూత్న ఆలోచనతొ పుట్టినరోజు తెలిపిన శంకర్

హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 05: నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కి హత్నూర మండల ౹=ా కార్మిక విభాగం అధ్యక్షులు శంకర్ వినూత్నమైన పద్దతిలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశాడు. శంకర్ తన అసాధారణ అభిమానంతొ అందరిని ఆకట్టుకున్నాడు. ఎమ్మెల్యే ఫోటోను తన ICICI బ్యాంకు క్రెడిట్ కార్డుపై ముద్రించి పుట్టినరోజు నాడు, ఎమ్మెల్యే చేతుల మీదుగా కార్డును ఓపెన్ చేయించారు. ఈ వినూత్న ఆలోచనకు అక్కడున్న అభిమానులందరూ ఆశ్చర్యపోయారు.శంకర్ ని అభిమానానికి సునీతా లక్ష్మారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.



# బోర్పట్ల భీముని చెరువులో ఈత కొడుతూ ఇద్దరు మృతి





హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 05: హత్నూర మండలంలోని బోరపట్ల గ్రామానికి చెందిన దప్పు చద్రామౌళి యొక్క అల్లుడు ప్రేమ్ కుమార్(36) పంచాయతీ కార్మికుడు, మధ్యాహ్నం 13:00 గంటల ప్రాంతంలో ప్రేమ్ కుమార్ బోర్పట్ల గ్రామ శివార్లలోని భీముని చెరువులో ఈత కొట్టడానికి వెళ్ళాడు. ఈలోగా ప్రేమ్ కుమార్ ఈత కొడుతూ కొంత సేపటి తర్వాత నీటిలో ఊపిరి ఆడకపోవడంతో నీటిలో మునిగిపోయాడు. ఈ సంఘటన జరిగిన ప్రదేశంలో ఉన్నవారు గ్రామస్తులకు సంఘటన గురించి తెలియజేశారు. తరువాత దప్పు నవీన్(26), ప్రేమ్ కుమార్ ను కాపాడటానికి నీటిలోకి ఈత కొడుతూ వెళ్ళాడు, అప్పుడు అతను ఈత కొడుతుండగా నీటిలో ఊపిరి ఆడక నీటిలో మునిగిపోయాడు. రెండు మృతదేహాల కోసం వెతుకు చుండగా శనివారం ఉదయం 06:00 గంటల ప్రాంతంలో నవీన్ మృతదేహం, ప్రేమ్ కుమార్ మృతదేహం కూడ నీటిలో వెతికి తీయడం జరిగిందని పోలీసులు తెలిపారు. రెండు మృతదేహాలను పోస్టు మార్టం కొరకు నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడు దప్పు నవీన్ అన్న అగు దప్పు రాజు ధరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# సామాజిక సమానత్వం కోసం పోరాడిన సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కమల నగర్ కాలనీలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ సమాజంలో అన్యాయానికి, అసమానతలకు ఎదురుగా నిలబడి, సామాజిక న్యాయ సాధనకు జీవితాంతం పోరాడిన బాబూ జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని, అందరికి సమాన హక్కులు, అవకాశాలు కలిగే సమాజం నెలకొల్పడమే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేషన్‌లకు చెందిన మాజీ కార్పొరేటర్ మాదారి సురేఖ రమేష్, సిద్ధల లావణ్య బీరప్ప, ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, మాజి వార్డు సభ్యులు ఎల్లయ్య, లింగప్ప, మహిళా సమైక్య నాయకురాళ్లు గంగమ్మ, కాలనీ వాసులు లప్ప లక్ష్మణ్, కాశీరాం యాదవ్, రాములు నాయక్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పోతురాజు బాలకృష్ణ, గౌతమ్ యువజన నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ సరస్వతి ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రావు అందించిన సేవలు చిరస్మరణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ మేనేజర్ నాగేశ్వర్, ఆఫీసర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శపాలకుడు రామచంద్రుడు...!

## కిసాన్ సేల్ మండల అధ్యక్షులు గుండాల శ్రీనివాస్ రెడ్డి...!

## నవాబ్ పేట్ మండల ప్రజలకు శ్రీ రామనవమి శుభాకాంక్షలు..!



క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి: హిందువుల ఆరాధ్యదైవమైన శ్రీరాముడు అవతరించిన రోజు, సీతారాముల కల్యాణ మహోత్సవం జరిగిన రోజే శ్రీరామనవమి అని నవాబ్ పేట్ మండల కిసాన్ సేల్ అధ్యక్షులు గుండాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శనివారం ఆయన క్రైమ్ మిర్రర్ దిన పత్రికతో మాట్లాడుతూ అన్యోన్య దాంపత్యానికి సీతారాములు ఆదర్శనీయులని చెప్పారు.నేడు శ్రీరామ నవమిని పురస్కరించుకొని నవాబ్ పేట మండలం ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు అని,ఆ రాముడి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం...!

### బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి...!

### నవాబ్ పేటలో బాబు జగ్జీవన్ రామ్ కు నివాళులార్పించిన బీఆర్ఎస్ మండల అధ్యక్షులు..నాయకులు..!



క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి: సామాజిక సమానత్వంపై అందరిని చైతన్య పరిచిన సేవామూర్తి బాబు జగ్జీవన్ రామ్ అని బీఆర్ఎస్ నవాబ్ పేట్ మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి అన్నారు.జగ్జీవన్ రామ్ జయంతి సందర్బంగా నవాబ్ పేట్ మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు ఈ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని బీహార్ రాష్ట్రంలో అట్టడుగు వర్గాల లో జన్మించి ఉన్నంత విద్య అభ్యసించి భారత స్వతంత్ర ఉద్యమం పాల్గొని మొట్టమొదటి భారత ప్రభుత్వంలో చిన్న వయసులోనే క్యాబినెట్ మంత్రిగా చేరి అనేక సంవత్సరాలు కొనసాగి దేశానికి సేవలు అందించాదాని కొనియాడారు అంటరాని వారీగా పరిగణించే సమాజానికి సమానత్వం సాధించినందుకు అనగారిన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన శ్రమజీవిగా ఆయన చేసిన సేవలు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ శాంతకుమార్,ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మానవ సేవయే మాధవ సేవా అంటూ ప్రజా సేవలో వీరస్వామి గౌడ్

### కళ్లెం వీరస్వామిగౌడ్ కు బెంగళూరు లో డాక్టరేట్ ప్రధానం

### సామాజిక సేవలను గుర్తించిన కెనడకు చెందిన రాయల్ అకాడమి

### శ్రీనివాస్ గౌడ్ స్ఫూర్తితోనే సేవాకార్యక్రమాలు, ు వీరస్వామి గౌడ్

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం మండలం తుక్కుగూడకు చెందిన కళ్లెం వీరస్వామి గౌడ్ సామజిక సేవలను గుర్తించిన కెనడాకు చెందిన రాయల్ అకాడమీ బెంగళూరు లో శనివారం గౌరవ డాక్టరేట్ ను అందజేశారు.లక్షలాది మందికి ఆకలి తీర్చి అన్నదాతగా మానవత్వం చాటుతున్నందుకు రాయల్ అకాడమీ గుర్తించింది. అంతేకాదు వేలాది మంది విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ,పేద విద్యార్థులకు ఫీజుల చెల్లింపు తదితర సేవలను విశ్వవిద్యాలయం గుర్తించి వాటిపై తుది నివేదికను పరిశీలించిన అనంతరం గౌరవ డాక్టరేట్ కి ఎంపిక చేశారు. విశ్వవిద్యాల ప్రతినిధులు డా.జాన్సన్,డా.సునీత, డా.నాగరాజు తదితరులు కళ్లెం వీరస్వామి గౌడ్ కి డాక్టరేట్ పట్టాను అందజే శారు. ఈ సందర్భంగా వీరస్వామి గౌడ్ మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి కెనడా లోని రాయల్ అకాడమీ గౌరవ డాక్టరేట్ ని అందజేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తన సేవలను మరింత బాధ్యతగా విస్తరిస్తానని చెప్పారు. సామజిక సేవలోనే తనకు సంతృప్తి ఉందన్నారు. మా అన్న స్వర్గీయ కళ్లెం శ్రీనివాస్ గౌడ్ స్ఫూర్తితోనే సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఈ సేవా కార్యక్రమాల్లో తమ కుటుంబ సభ్యుల సహకారం మరువలేనిదని అన్నారు.









## డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర...

### ఏసీపీ, సిఐ చేతుల మీదుగా సైకిల్ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ..

### ఆన్లైన్ బెట్టింగ్ వద్దు.. మన కుటుంబం ముద్దు..

### డ్రగ్స్, గంజాయి వద్దు.. మన ఆరోగ్యం ముద్దు

చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: హైదరాబాద్ మహానగరానికి కూతవేటు దూరంలో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ లో యదేచ్ఛగా డ్రగ్స్, గంజాయి, ఆన్లైన్ బెట్టింగ్ విపరీతంగా సాగుతుందని 17 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలలోపు యువకులు వీటికి బానిసలుగా మారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి, సిఐ మన్మథ కుమార్ ఆవేదన వ్యక్తపరిచారు. శనివారం చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్ గంజాయి వద్దు మన ఆరోగ్యం ముద్దు, ఆన్లైన్ బెట్టింగులు వద్దు మన కుటుంబం ముద్దు అనే నినాదంతో 250 కిలోమీటర్లు 55 గ్రామాలు కలుపుకొని యువ చైతన్య సైకిల్ యాత్ర పోస్టర్ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. యువతలో చైతన్యం తీసుకువచ్చేందుకు డివైఎఫ్ఐ చేస్తున్న కృషిని వారు అభినందించారు. యువత విద్య, క్రీడా, సామాజిక సేవ దృక్పథం కలిగి ఉండాలన్నారు. దురాలవాట్లకు దూరంగా ఉన్నప్పుడే వారు అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారని తెలిపారు. గ్రామాలలో అనేకమంది నిరుద్యోగులు యువత ఉపాధి అవకాశాలు లేక ప్రభుత్వాల నుండి ప్రోత్సాహం లేక కుటుంబాల జీవనం గడవక వారి జీవితాలను దినదిన గండంగా గడుపుతూ ఇలాంటి డ్రగ్స్ గంజాయి, ఆన్లైన్ బెట్టింగులకు అలవాటు పడుతున్నారని వారు అన్నారు. ఈ మాఫియాని అరికట్టడానికి యువత ప్రభుత్వానికి, పోలీసులకు సహకరించాలన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధు కృష్ణ మాట్లాడుతూ... ప్రభుత్వాలు మారుతున్న, పాలకులు మారుతున్న యువత పరిస్థితి




మాత్రం రాష్ట్రంలో జిల్లాలో రోజురోజుకు డ్రగ్స్, గంజాయి, ఆన్లైన్ బెట్టింగ్ పెరిగిపోతుంది తప్ప ఎక్కడ కూడా ప్రభుత్వాల నుండి దీర్ఘకాలిక నివారణ చర్యలు చేపట్టడం లేదన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆర్భాటపు ప్రచారాలు తప్ప ఆచరణలో మాత్రం ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు నిర్వహించే యువ చైతన్య సైకిల్ యాత్ర జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి, సిఐ మన్మథ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధు కృష్ణ, డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థులో ఓ శాస్త్రవేత్త దాగి ఉన్నాడు

### రవిస్ బ్రిలియంట్ స్కూల్ లో ఏర్పాటు చేసిన స్పేస్ ఎక్స్ పో ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.





గండిపేట్:ట క్రైమ్ మిర్రర్ ఊ ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న శాస్త్రవేత్తను వెలికి తీయడానికి 'స్పేస్ ఎక్స్ పో' దోహదం చేస్తుందని రాజేంద్రనగర్ శాసన సభ్యుడు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం ప్రపంచంతో పోటి పడుతుందని, ఆ సంస్థ నేతృత్వంలోని జాతీయ రిమోట్ సెన్సింగ్ సెంటర్ సహకారంతో విద్యార్థులకు అంతరిక్ష పరిశోధనలు ఎలా ఉంటాయో కళ్లకు కట్టడం అభినందనీయమన్నారు. శనివారం కాటేదాన్ శాంతి నగర్ లోని రవిస్ బ్రిలియంట్ స్కూల్ ఆవరణలో జాతీయ రిమోట్ సెన్సింగ్ సెంటర్,కెఐ ల్యాబ్ సహకారంతో ఏర్పాటు చేసిన స్పెస్ ఎక్స్ పోను ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేంట్ పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షుడు ఎస్.ఎన్. రెడ్డి, రాజేంద్రనగర్ మండల అధ్యక్షుడు ప్రభాకరాచారి, పాఠశాల వ్యవస్థాపక డైరెక్టర్ ఎస్.ఆర్. కస్తూరి బాయ్, కరస్పాండెంట్ ఎస్.ఆర్. రజినీకాంత్ తదితరులతో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఎస్ఎల్వీ-1,2,3,4, ఉపగ్రహాలను ఇస్రో విజయవంతంగా ప్రయోగించిదన్నారు. ఆ సంస్థ తయారు చేసిన పలు శాటిలైట్లు దేశానికి ఎ ం తో ఉపకరిస్తున్నాయన్నారు. చంద్రయాన్ వంటి ప్రయోగం ఇస్రో విజయంతం చేయడం మనందరికి తెలిసిందేనని గుర్తు చేశారు. చంద్రుడు ఎలా ఉంటాడు. అక్కడికి పంపే ఉపగ్రహాల తీరుతెన్నులు విద్యార్థులకు అర్ధమయ్యే రీతిలో ప్రదర్శనలో ఉంచిన నమూనలు ఆలోచింప జేస్తున్నాయని చెప్పారు. అంతకు ముందు ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేంట్ పాఠశాలల యాజమాన్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఎన్. రెడ్డి, రాజేంద్రనగర్ మండల అధ్యక్షుడు ప్రభాకరాచారి మాట్లాడుతూ బడ్జెట్ పాఠశాలల్లో విద్యార్థులను అన్ని విధాల చైతన్య పరుస్తు విద్యాబోధనలు జరుగుతాయని గుర్తు చేశారు. ఒక సైన్స్ ప్రయోగం చేయాలంటే ఏవిధమైన పరిరకాలు సిద్ధం చేసుకోవాలో, వాటి ద్వారా కలిగే ప్రయోజనాలు ఏమిటో ఈ స్పెస్ ఎక్స్ పో విద్యార్థుల మెదళ్ళలో నాటుకు పోయోలా రవిస్ బ్రిలియంట్ స్కూల్ నిర్వాహకులు కృషి చేయడం అభినందనీయమన్నారు.

## కంపెనీ సిబ్బంది వేధింపులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య




చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం, ఎల్లంబావి గ్రామంలో షేక్ సయ్యద్ (50) అనే వలస కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చౌటుప్పల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... షేక్ సయ్యద్ పొట్ట చేత పట్టుకొని గత ఇరవై సంవత్సరాల క్రితం జీవనోపాధి కోసం సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి మండలం, పసునూర్ నుంచి చౌటుప్పల్ మండలం ఎల్లంబావి గ్రామానికి వలస వచ్చారు. అదే గ్రామంలో ఒక గదిని అద్దెకు తీసుకుని భూదాన్ పోచంపల్లి మండలం, అంతమ్మగూడెం లోని వర్ష బయోటిక్ పరిశ్రమలో సూపర్వైజర్గా పనికి కుదిరాడు. గత మార్చిలో కంపెనీ యాజమాన్యం, కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు ఇంక్రిమెంట్ మంజూరు చేశారు. సయ్యద్ గత 20 ఏళ్లుగా ఇదే పరిశ్రమలో నమ్మకంగా పనిచేస్తున్నప్పటికీ తోటి కార్మికుల కంటే తక్కువ ఇంక్రిమెంట్ ఇవ్వడంతో సయ్యద్ ఇదేంటని పరిశ్రమ యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే... మేము మీకు ఇచ్చేది ఇంతే..మీకు ఇష్టం ఉంటే పని చేయండి లేదంటే వెళ్లిపోండి'. అంటూ సమాధానం చెప్పారు. దీంతో మనస్తాపానికి గురైన సయ్యద్.. ఈ విషయాన్ని తన భార్య షేక్ జాన్ భీ తో చెప్పుకొని బాధపడ్డాడు. రోజూ లాగే సయ్యద్ ఈ నెల 4న ఉదయం డ్యూటీ కి వెళ్లి అదే రోజు రాత్రి ఇంటికి తిరిగి వచ్చాడు. తిరిగి మన సొంతూరుకు వెళ్ళిపోదామని చెప్పి ఇంట్లోని వస్తువులన్నీ సర్దాలంటూ భార్యను పురమాయించాడు. ఇంట్లోని వస్తువులన్నీ మూటకట్టిన తర్వాత పొద్దున్నే లేచి సొంతూరుకు వెళ్ళిపోదామని చెప్పి రాత్రి 10 గంటల సమయంలో అందరూ నిద్రకు ఉపక్రమించారు. కుటుంబ సభ్యులంతా గాఢ నిద్రలోకి జారుకోగానే సయ్యద్ అదే రాత్రి సుమారు 11 గంటల సమయంలో సీలింగ్ ఫ్యాన్ కి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శనివారం ఉదయం సయ్యద్ తన గది నుంచి ఎంతకూ బయటకు రాకపోవడంతో భార్య, పిల్లలకు అనుమానం వచ్చి అతను నిద్రిస్తున్న గదికి వెళ్లి తలుపు తట్టారు. గదిలోంచి సయ్యద్ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో గది తలుపులు తెరిచి చూడగా సయ్యద్ సీలింగ్ ఫ్యానుకు నిర్జీవంగా వేలాడుతూ కనిపించాడు. వర్ష బయోటిక్ యాజమాన్యం.. కంపెనీ ఉద్యోగి శేఖర్ అనే వ్యక్తి వేధింపుల వల్లే తన భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడని పేర్కొంటూ మృతుని భార్య షేక్ జాన్ భీ చౌటుప్పల్ పోలీసులను ఆశ్రయించింది. ఆమె ఫిర్యాదు మేరకు పరిశ్రమ యాజమాన్యంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మన్మథ కుమార్ తెలిపారు.

## గాయపడ్డ వ్యక్తిని హాస్పిటల్ కు తరలించిన పోలీసులు

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) గుర్తుతెలియని వ్యక్తుల దాడితో తీవ్రంగా గాయపడ్డ వ్యక్తిని ఉస్మానియా హాస్పిటల్ కి తరలించిన మీర్పేట్ పోలీసులు. మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం నాలుగో తేదీ రాత్రి సుమారు 11 గంటల సమయంలో జిల్లెలగూడ వార్డు ఆఫీస్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి రక్తస్రావంతో పడి ఉన్నాడని 100 కు కాల్ రాగా మీర్పేట్ పెట్రోల్ మొబైల్ సిబ్బంది అక్కడికి చేరుకొని గాయపడి వ్యక్తిని 108 అంబులెన్స్ లో ఉస్మానియా హాస్పిటల్ తరలించడం జరిగిందని, గాయపడిన వ్యక్తి సోదరుడి ఫిర్యాదుతో పెండ్యాల విష్ణు వయస్సు 35 పాత మీర్పేట్ గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించడం జరిగిందని అతడి సోదరుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని నిందితుల గాలింపు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

## అణగారిన హక్కుల కోసం పోరాడిన జగ్జీవన్ రామ్



నూతనకల్ ( క్రైమ్ మిర్రర్): విద్యార్థి దశ నుంచే కుల వివక్ష పై పోరాడి స్వాతంత్ర ఉద్యమం స్వాతంత్రం వచ్చాక ఆధునిక భారతదేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ ది అని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వాయి పరశురాములు అన్నారు. శనివారం మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో 30 ఏళ్లుగా వివిధ మంత్రి పదవులు నిర్వహించి భారత దేశ ఉప ప్రధానిగా పనిచేశారని దళితుల అభ్యున్నతికి సామాజిక సమానత్వం కోసం పోరాడారని కొనియాడారు.ఈనాటి కార్యక్రమంలో నూతనకల్ మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు గంగదారి లక్ష్మీకాంత్ మాదిగ ఎం ఈ ఎఫ్ తుంగతుర్తి డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇరుగు సోమయ్య మాదిగ ఎంఈఎఫ్ నూతనకల్ మండల కోశాధికారి గంగదారి పరుశరాములు మాదిగ అభ్యుదయ సంస్కృతిక నాయకులు చిరంజీవి మాదిగ ఉపేందర్ మాదిగ బత్తుల మధుసూదన్ మాదిగ మాతంగి గోవర్ధన్ మాదిగ పాల్వాయి గణేష్ మాదిగ గంగాధరి నవీన్ మాదిగ పాల్వాయి లింగయ్య మాదిగ మిరియాల ప్రవీణ్ మాదిగ సందీప్ మాదిగ వెంకన్న యాదవ్ మాతంగి సందీప్ మాదిగ మాతంగి మహేష్ మాదిగ మాదిగ గోవర్ధన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.